## జీవితమును పూర్తిగా పరివర్తన చేయు ఒక అద్భుతమైన జీవిత కథ(1వ భాగము)



ఈ దినము వరకు ప్రపంచములో అనేకమంది విశిష్ట వ్యక్తుల జీవిత కథలు లభించబడినాయి. కాని ఈ వ్యాసముల మాలలో, జీవితములో ఒక అనుపమ. అద్భుతమైన పరివర్తనను పొంది తన జీవితమును సంపూర్ణముగా ప్రభువుకు సమర్పించి, ఆ ప్రభువు నుండి సర్వస్వమును పొందుకున్న ఒక సాటిలేని ఆత్మ యొక్క జీవితము వర్ణించబడినది. ఈ జీవిత కథలో నరుని నుండి నారాయణునిగా లేక మానవుని నుండి సూక్ష్మదేవత (ఫరిస్తా)గా తయారైన ఒక మనోహరమైన వృత్తాంతమున్నది. ఆ వృత్తాంతమును మేము మా వర్తమాన జీవితములో మా కనులతో చూశాము. ఈ జీవిత కథతో ప్రపంచ ఇతిహాసంలోని చాలా మహత్వపూర్ణమైన వృత్తాంతములు జోడింపబడినవి. ఇందులోని ఒక భాగముతో

దు:ఖహర్త, సుఖకర్త అయిన పరమపిత పరమాత్ముని దివ్యచరిత్ర కూడా సంబంధితమై (కలిసి) ఉన్నది. ఇందులో వర్ణించబడిన వృత్తాంతములు ప్రపంచానికి ఒక నూతన దిశను (మార్గమును) నిర్దేశించినాయి, అనేక మంది స్త్రీ-పురుషుల జీవితములను మహోన్నతముగా తయారు చేశాయి. కనుక ఈ జీవిత కథను చదువుట వలన మానవ జీవితము ఒక నూతన మలుపును తీసుకుంటుంది. అంతేకాక సత్యమైన శాంతి, అపారమైన అనుభూతుల తాళంచెవి వారి చేతికి లభించుట స్వాభావికమవుతుంది, సహజమైపోతుంది.

ఇది సుమారు 75 సంవత్సరముల క్రితపు మాట. అప్పుడు సింధ్‌లో హిందూ సమాజపు ధార్మిక దశ చాలా పాడైపోయి ఉండినది. అనేక శతాబ్ధముల నుండి ముసల్మానులు, క్రైస్తవులు, ఇతర పాశ్చాత్య సభ్యతల ప్రభావము పడినందున హిందువుల ఆహార పానీయములు తమోప్రధానము లేక భ్రష్టమైపోయి ఉండినాయి. సారాయి, మాంసాహారములు తీసుకొనుట సర్వ సాధారణ పద్ధతిగా వాడుకగా తయారైపోయి ఉండినది. జనులు భక్తి చేస్తూ ఉండినారు. కాని వారు ఎంత వేదశాస్త్రములు పఠిస్తూ పూజలు చేస్తూ ఉండినారో, అంత వారిలో ధనము కొరకు లోభము, వ్యాపారములో మోసము, కపటము, వ్యవహారములో క్రోధము, ఇంటిలో మోహము, మనసులో కామ వాసనలు నిండి పోయి ఉ ండినవి. నిరర్థకమైన ఖర్చులతో కూడిన ఆచారాలు, సారము లేని పద్ధతులు సమాజమును చెదపురుగువలె తినేస్తూ ఉ ండినవి. పూజారులు, పండితులు, ఉపదేశమిచ్చువారు ధనమును ప్రోగు చేసుకుంటూ ఉండినారు. కాని వారు జనులకు వారి గృహస్థమును పవిత్రముగా సదాచార యుక్తముగా, శాంతి సంపన్నముగా చేయు వాస్తవిక జ్ఞానమిచ్చేవారు కాదు. ఎందుకనగా వారు కేవలము కర్మకాండము చేయువారిగా శాస్త్రములను పఠించువారిగా మాత్రమే తయారై ఉ ండినారు. జనులవద్ద ధనమున్నప్పటికి వారి గృహస్థ జీవితము మానసిక వికారముల వలన, అశాంతి వలన, సాత్వికత లోపించినందున నరకతుల్యమైపోయి ఉండినది. ముఖ్యముగా మాతల స్థితి చింతాజనకముగా ఉండినది. వారి స్థానము కేవలము ఇంటిని, పిల్లలను సంభాళించుట కొరకు, వారి జీవితములుండినవి. పతి త్రాగుబోతు అయినా, విషయవాసనలలో మునిగి ఉంటున్నను, స్త్రీకి ఆ పురుషుడు పరమేశ్వరునిగా, గురువుగా అంగీకరించుటకు అశిక్షితులుగానే (నిరక్షరాస్యులు) ఉండేవారు. మాతలు పెద్ద పెద్ద ముసుగులతో ముఖములు కప్పుకొని వివాహాది ఆచారముల సమయాలలో సంఘటనలో కలిసేవారు లేకుంటే వారు ఇంటి నాలుగు గోడల మధ్యనే విచిత్ర వేషభూషణలలోనే ఉంటూ సహిస్తూ ఉండేవారు. వారిని పురుషుని ఎడమకాలి దుడిమగా భావించేవారు. ధర్మమును ప్రచారము చేయు అధికారము ఉండేది కాదు, సన్యాసులవలె బ్రహ్మచర్య వ్రతపాలన చేయుటకు హక్కు కూడా ఉ ండేది కాదు. ఇటువంటి ఘోర కలియుగ వేళలో, ఆత్మలంతా తమ వికారి సంస్కారములు లేక కర్మల సంకెళ్లలో బంధింపబడి ఉండినారు. జనులందరు అజ్ఞాన నిద్రలో మూర్ఛితులై పడి ఉండినారు. ఎచ్చట కూడా ఒక్క ప్రకాశ కిరణము కూడా కనిపించేది కాదు. అది బ్రహ్మ రాత్రిలో అత్యంత అంధకారమయమైన క్షణము.

### ఒక సాధారణమైన కాని విశేష వ్యక్తిత్వము

ఇటువంటి వాతావరణములో సింధ్ హైదరాబాదులో ఒక సాటిలేని వ్యక్తి ఉండేవారు. వారిని అందరూ స్నేహముతో , ప్రేమతో 'దాదా' అని పిలిచేవారు. వారి పూర్తి పేరు ' దాదా లేఖ్‌రాజ్' నిజానికి వారు సాధారణముగా ఉండేవారు. కాని వారిలో చాలా విశేషతలుండేవి. వారు వంద మంది మధ్యలో పోతూ ఉన్నను, వారు అందరికంటే భిన్నముగా, ప్రియముగా

కనిపించేవారు. క్షణములో ఒక అవర్ణనీయమైన మన్మోహకత ఉండేది. వారి వ్యవహారములో విశేషముగా మధురత, మృదుత్వముండేది. వారి సంబంధములో స్నేహము, సహృదయత ఉండేది. వారి స్వభావములో ఒక అయస్కాంతము వంటి ఆకర్షణ ఉండేది. వారి నయనాలలో నడవడికలలో, వారి ముఖమండలములో, వారి విశాలమైన ఉన్నతమైన మస్తకము, వారి మాటలు, వారి నడక, వారి జీవిత విధానము, వారి శిష్టాచారము, వారి భక్తి భావన, అందరి హృదయాలను చూరగొనేవిగా ఉండేవి. కనుక జనులందరితో వారి మంచి మిత్రుత్వము (స్నేహము) ఉండేది. వారు సింధీలకు స్నేహితులుగా ఉండేవారు. ఒక మధ్యతరగతి కుటుంబములో వారి జన్మించినప్పటికి వారు తమ వ్యవహార కుశలత ద్వారా , వ్యాపారములో చాతుర్యము, నమ్మకము, పరిశ్రమ ద్వారా శ్రేష్ఠ పై లెక్కించదగ్గ ధనవంతులలో స్థానము పొందుకున్నారు. ప్రపంచములో ఇటువంటి వ్యక్తి చాలా అరుదుగా ఉంటారు. అందువలన వారితో కుటుంబ పరివార సభ్యులు, ఇరుగు-పొరుగువారు, మిత్రులు, వ్యాపారపరంగా సంపర్కములో వచ్చువారు, అందరూ సంతుష్టముగా ఉండినారు. జనులందరికి ప్రియముగా ఉండి, తన మనసులో జనులందరి పట్ల ప్రేమగల మానవుడు కోట్లాది మనుష్యులలో ఏ ఒక్కరో ఉంటారు. ఇటువంటి వ్యక్తి 'దాదా లేఖ్‌రాజ్' వారు ఇతరులతో కలిసి మెలిసి ఉంటూ వారికొరకు సుఖమునిచ్చే సామగ్రి రచించేవారు. అనగా వారితో మిత్రతను నిభాయించుటలో చాలా కుశలమైనవారుగా, ఉదారచిత్తులుగా ఉండేవారు. మాటలో చాలా పక్కాగా మాట తప్పని వారుగా ఉండేవారు. వారి దేహ నిర్మాణము, వారి ఆరోగ్యము, వారి వేష భూషణాలు, వారి మాటలలో నిండిన మాధుర్యమును నేనెలా వర్ణించేది? పూర్వ జన్మలో వారికేదైనా విశేష సంస్కారముండి ఉంటుందని అందరూ భావించేవారు. ప్రకృతి వారి శరీరమనే రథమును తయారు చేయుటలో విశేషతను అలౌకికతను ప్రయోగము చేసి ఉంటుందనిపించేది. వారిని ఒక్కసారి చూచినవారు లేక వారి సంపర్కములోకి వచ్చినవారు, అందరూ ఈ దాదా మాకు కూడా బంధువే అని అనుభవము చేసేవారు, లేక మేము ఈ దాదా కుటుంబములోని సమీప వ్యక్తులుగా ఉంటే బాగుండేదని వారి మనసులో అనుకునేవారు.

## లౌకిక జీవిత ప్రారంభము

దాదా లేఖ్‌రాజ్ 1876 సంవత్సరములో సింధ్‌లో కృపలాని కులములోని, వల్లభాచారి భక్తుని ఇంటిలో జన్మించారు . వారి లౌకిక తండ్రి ఒక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా ఉండేవారు. కాని దాదా తమ చమత్కారబుద్ధి ద్వారా, అలసట లేని పురుషార్థము ద్వారా చిన్న గోధుమల వ్యాపారి నుండి ఒక ప్రసిద్ధ వజ్రాల వ్యాపారస్థునిగా ఎదిగారు. వారు వజ్రవైడూర్యములను పరిశీలించుటలో బహునేర్పరి. ఈ వ్యాపారము వలన వారికి రాజులు-మహారాజులతోనూ, ధనవంతులతోనూ , ఆ సమయములోని వైస్‌రాయ్ మొదలగువారితోనూ కూడా మంచి పరిచయముండేది. నేపాల్ రాజకులస్థులతోనూ, ఉదయపూర్ మహారాజులతో వారికి విశేషమైన ఆతిథ్యము, స్నేహ సన్మానములు ప్రాప్తి అయ్యేవి. ఆ రాజులు వీరిని తమ రాజదర్బారుకు కూడా ఆహ్వానించేవారు . ఈ విషయములో బ్రహ్మాకుమారి బృజేంద్రగారు, లౌకిక సంబంధములో దాదాగారి కోడలు, లౌకిక పేరు రాధిక, బ్రహ్మాకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయములో మహారాష్ట్ర జోన్ ఇన్‌చార్జిగారు ఇలా వ్రాస్తున్నారు.

"దాదాగారి సంపర్కములో వచ్చు రాజులకు వారి పై ఎంత విశ్వాసముండేదంటే, దాదా ఎప్పుడైనా, సెక్రటరి మొదలైన వారికి సూచన ఇవ్వకనే, రాజుగారి అనుమతి తీసుకోకనే నేరుగా రాజమహలుకు రావచ్చునని విశాలమైన అనుమతినిచ్చేశారు. ఇతర వ్యాపారస్థులు తమ సామగ్రిని సెక్రటరికే ఇచ్చేవారు. కాని దాదా విషయములో, దాదాను రాజమహళ్లలోనికి రాజమాత తమ కూతుర్లకు-కోడళ్లకు వజ్రముల నగలు చూపించుటకు గాని, ఇచ్చుటకుగాని నిస్సంకోచముగా పిలుచుకునేవారు. వారు దాదాతో - " లఖ్కీరాజ్, ఈ బిడ్డకు ఈ నగ చూపించు " అనేవారు. రాజమహళ్లలో నివసించేవారు, దాదాగారి ధర్మ నిష్ఠను, వారి స్వభావముతో వ్యవహారముతో పరిచితులైపోయారు. చాలాసార్లు రాజులు వారితో - " లఖ్కీరాజ్ బాబు, భగవంతుని ద్వారా ఒక పొరపాటు జరిగిపోయింది" - మమ్ములనేమో రాజులుగా చేశారు, కాని మిమ్ములను రాజుగా చేయలేదు. మీలో రాజుల సంస్కారములన్నీ ఉన్నాయి' అని అనేవారు. వాస్తవానికి భగవంతుడు పొరపాటు చేయలేదు. ఎందుకనగా ఆ రాజులేమో ఒక కిరీటముగలవారే కాని భగవంతుడు దాదాతో రెండు కిరీటముల దైవీ రాజుగా తయారయ్యే పురుషార్థము చేయించారు ".

రాజులు వారిని ఎంత గౌరవించేవారంటే, వారు దాదాకు ప్రత్యేక ఆహ్వానము పంపేవారు. దాదా వస్తూనే వారికి విశేష స్థానము-గౌరవము ఇచ్చేవారు. వారికి ఆతిథ్యమిచ్చేవారు. ఒకసారి మేము ఉదయపూర్ మహారాజు ఆహ్వానము పై వారి రాజ మహలులో బసచేసి ఉండినాము. రాజదర్బారు ప్రారంభము కాబోతుంది. దాదా గ్యాలరీలో కూర్చొని

ఉండినారు. దాదా ఒంటరిగా కూర్చొని ఉండినారు. వారిలో వారి పత్ని, వారి పరివారములోని ఇతర సభ్యులు వారితో లేరు. (దాదాగారి పత్ని యశోదకు మొదట శ్రీనాథ్ ద్వార్‌లో దర్శనము చేసుకొని రావాలని అనుకున్నారు. కనుక వారు గ్యాలరీలో కూర్చోలేదు. కనుక మేము కూడా వెళ్లలేదు) దర్బారు ప్రారంభించకుండా రాజుగారు మంత్రిని దాదాగారి పత్నిని, పరివారమును ఆహ్వానించుటకై పంపించారు. మేము వచ్చిన తర్వాత రాజు మమ్ములను ఆహ్వానించి, బ్యాండు మేళములు వాయించారు. అప్పుడు దర్బారు ప్రారంభించారు. అప్పుడు రాజుగారు మమ్ములను శ్రీనాథద్వారమునకు తీసుకెళ్లడానికి ఏర్పాట్లు చేయమని మంత్రికి అప్పగించారు. రాజుగారు మాకు ప్రత్యేకమైన అతిథి మర్యాదలు చేశారని, లేకుంటే అంతవరకు ఎప్పుడు కూడా సభ నిలపలేదని డ్రైవరు మాకు దారిలో తెలిపాడు.

పద్ధతి ప్రకారము అనగా కాలేజిలో దాదా పెద్దగా ఏమీ చదువుకోలేదు. కాని అభ్యాసము ద్వారా వారు సింధిలో చాలా బాగా సంభాషించేవారు, హిందీలో ధర్మ గ్రంథములన్నిటిని సహజముగా అధ్యయనము చేసేవారు. వారు గురుముఖి భాషలో గ్రంథ్‌సాహిబ్‌ను (సిక్కుల ధర్మశాస్త్రము) చాలా బాగా అర్థము చేసుకునేవారు . ఇంగ్లీషులో వార్తా పత్రికలను చదివేవారు. జాబులు వ్రాయుటలో వారికి విశేషమైన కుశలత (నేర్పరితనము) ఉండేది. సాహిత్యములోనూ , కళలనోనూ వారికి మంచి ప్రవేశముండేది. తమ వ్యాపారి జీవితములో కూడా వారు తమ స్వంత తెలివితో క్రొత్త క్రొత్త డిజైన్లలో నగలు తయారు చేయించేవారు. వారు ఈ పనిలో ఎవ్వరినీ కాపీ చేసేవారు కాదు.

## దాదాగారి జీవితములో అనన్య భక్తి – భావము, సంయమ – నియమములు

దాదా తమ బాల్యము నుండే శ్రీ నారాయణుని అనన్య భక్తులు. శ్రీ నారాయణుని స్మృతి వారికెంత ప్రియమంటే తమ పూజా గదిలోనే కాకుండా, శ్రీ నారాయణుని చిత్రమును తమ శయనాగారము(పడకగది)లో, తలగడ (దిండు) క్రింద కూడా ఉంచుకునేవారు. వారి ఇనుప పెట్టెలో, జేబులో కూడా శ్రీనారాయణుని చిత్రముంచుకునేవారు. కనుక దినమంతా వారు ఎక్కడ చూచినా, వారి చేయి ఎక్కడ పడినా అచ్చట నారాయణ వారి ముందు కనిపించేవారు. బజారులో అచ్చు వేసిన శ్రీ నారాయణుని చిత్రము ఏదైతో లభించేదో అందులో శ్రీ నారాయణుని పవళించినట్లు, శ్రీలక్ష్మిని చరణదాసిగా వారి పాదములు ఒత్తుచున్నట్లు చిత్రించబడి ఉంటాయి. దాదాగారికి ఆ చిత్రము నచ్చలేదు. ఎందుకనగా వారు ఈ చిత్రమును ఇటువంటి సమాజమునకు ప్రతీకగా చూపించారు. వారు స్త్రీకి ప్రాధాన్యత లేని దాసి వలె లేక తిరస్కార యుక్తమైన స్థానమిచ్చిన సమాజమునకు ప్రతీకగా భావించేవారు. కనుక వారు లక్ష్మిలో దాసి భావము లేకుండా ఉండు చిత్రమును చిత్రకారునితో తయారుచేయించుకునేవారు.

దాదాగారి భక్తి భావము ఎంత పరిపక్వముగా ఉండేదంటే వ్యాపారములో లేక ఇంటిలో ఎటువంటి పరిస్థితులున్నను, ఒక్క దినము కూడా భక్తి, పూజా - పఠనము చేయు నిత్య నియమమును తప్పించే వారు కాదు. వారు రైలులో ప్రయాణించునప్పుడు కూడా వారు శ్రీమద్భగవద్గీతను తప్పక పారాయణ చేసేవారు. ఎందుకనగా వారికి గీతలో అనన్యమైన శ్రద్ధ ఉండేది. భక్తి విషయములో దాదాగారికి గల శ్రద్ధ గురించి బ్రహ్మాకుమారి బృజేంద్రగారు ఇలా వ్రాస్తున్నారు - దాదాగారి వ్యాపారము, ఏ రాజ-మహారాజులతో, శ్రీమంతులతో ఉండేదో వారు చాలాసార్లు వీరి వద్దకు అతిథులుగా వచ్చేవారు. వారు కార్లలో వచ్చిన సమయము చాలాసార్లు వారి పూజా సమయముగా ఉండేది, అయిననూ దాదాగారు పూజా పారాయనాదులను వదిలిపెట్టేవారు కాదు. దాదాగారి ఆహారపానీయాలు, జీవన విధానము సాత్వికముగా ఉండేవి. వారెప్పుడైనా మిత్రులకు భోజనము లేక పార్టీ ఇస్తే అందులో సిగరెట్, బ్రాంది మొదలైన మురికి పదార్థములు ఉండేవి కావు. దాదా ద్వారా ఇవ్వబడిన డిన్నర్‌లో కలిసే రాజులు, ధనవంతులు చాలాసార్లు సిగరెట్, బ్రాంది మొదలైనవి పొందనందున వినోదపూర్వకముగా - ***"దాదా పార్టీ చప్పగా ఉంది"*** అనేవారు. అందుకు దాదా చిరునవ్వుతో - ***"మీ కొరకు మేము మా ధర్మమును భ్రష్టపరచుకోము"***. మీరు మాకు ఇచ్చేది కాగిత నోట్లే, కాని మేము వాటికి బదులు మీకు వజ్రములిస్తున్నాము. ఈ మాటలు విని వారు నవ్వేవారు.

దాదాగారికి అమరనాథ్, హరిద్వారము, ప్రయాగ, బృందావనము, కాశి మొదలైన పుణ్యక్షేత్రములకు వెళ్లుటలో విశేషమైన ఇష్టముండేది. సాధు సన్యాసులకు తమ ఇంటిలో ఆతిథ్యమిచ్చి బస ఏర్పాటు చేయుటకు చాలా సంతోషించేవారు. తమ లౌకిక గురువులో వారికి చాలా శ్రద్ధ ఉండేది. వారిని ఆహ్వానించుటకు, వారి సత్సంగములు ఏర్పాటు చేయుటకు, వారికి ఆతిథ్యమిచ్చుటకు, దాదా వేలాది రూపాయలు ఖర్చు చేసేవారు. వారు గురువాజ్ఞకు ఎంత ప్రాధాన్యతనిచ్చేవారో ఈ విషయములో బ్రహ్మాకుమారి బృజేంద్ర దాదిగారి ఈ క్రింది వాక్యములు చదవదగినవి.

## గురువు పట్ల అత్యంత శ్రద్ధ

ఆ దినాలలో దాదాగారికి తమ గురువులో చాలా భావన ఉండేది. ఒకసారి గురువు తన చాలా పెద్ద శిష్య గణముతో వారింటికి వచ్చారు. వారిని బాబా చాలా ఆదరముగా ఆహ్వానించారు. వారిలో గురు భక్తి ఎంత ఉండినదంటే ఆ సందర్భములో వారు పన్నీటి సీసాలను పెట్టెలు-పెట్టెలు తెప్పించారు. ఉదయము, సాయంకాలము రెండు వేళలా, గురువు శౌచాలయము(లెట్రిన్)నకు వెళ్లుటకు ముందు అందులో పన్నీటిని చల్లించేవారు. దాదాగారు స్వయంగా తమ చేతులతో అచ్చట ఒక సీసా పన్నీటిని చల్లి వచ్చేవారు. అంతేతకాక అగరబత్తీలు కూడా వెలిగించేవారు.

వారికి గురువుగారి విశ్రాంతి విషయములో కూడా చాలా గమనముండేది. వీధి కుక్కలు మొరుగుట వలన ఏకాంతతకు, విశ్రాంతికి భంగము కలుగకుండా విశేషముగా ఒక కాపలాదారును ఉంచేవారు. మామిడిపండ్ల సీజను కానందున ఒక్కొక్క మామిడి పండు నాల్గు రూపాయలమ్ముచున్నను గురువు కొరకు మామిడి పండ్లు కొని తెచ్చేవారు.

వారు గురువు ఆజ్ఞను ఎటువంటి పరిస్థితిలోనైనా శిరోధార్యమని భావించేవారు. ఒకసారి దాదాగారి మనువడి నామకరణోత్సవము జరుగుచుండినది. ఆ సాయంకాలము గొప్ప - గొప్ప వ్యక్తులకు విందు ఏర్పాటు చేయబడింది. అకస్మాత్తుగా గురువు వద్ద నుండి వెంటనే బయలుదేరమని ఒక టెలిగ్రాము అందినది. దాదాగారు యశోద(దాదాగారి లౌకిక పత్ని) గారికి వెంటనే బట్టలు సర్దు, డ్రైవరును పిలువు ఎందుకనగా నేను వెళ్లాలి అని చెప్పారు. అందుకు యశోద " ఈ సమయములో ఎలా వెళ్తారు?" అనింది. అందుకు దాదాగారు - గురువుగారి పిలుపు అంటే కాలుని పిలుపు. మృత్యువు వస్తే ఈ దినము నా మనువని నామకరణమని ఆపగలమా" అని చెప్పి లోపలికి వెళ్లిపోయారు. అప్పుడు మేమేంచేయాలి. వెంటనే మిత్రులందరికీ ఫోన్లలో - " దాదాగారు ఏదో కారణముగా బయటకు వెళ్లారు" అని చెప్పాము. ఇంతకు దాదాగారి గురువు ఎందుకు పిలిపించారంటే, వారి శిష్యులలో ఒకరు చట్టా వ్యాపారములో నష్టపోయినందున పదివేల రూపాయలు కావలసి వచ్చింది.

## దానవీరుడు దాదా

దాదా స్వభావముతోనే దానగుణము కలిగినవారు. వారి పినతండ్రి ఒకరు, మూల్‌చంద్ ఆజ్‌వాలా (ఏనుగు దంతముల వ్యాపారి) అను పేరుతో ప్రసిద్ధముగా ఉండినాడు. ఒక నిష్కామదానిగా ప్రఖ్యాతి చెందినాడు. వారు జీవించి ఉన్నప్పుడే దాదాగారు కూడా వారి దుకాణములో కూర్చుని పీడిత ప్రజలకు దానము చేసేవారు. ఈ పరోపకార కార్యములో దాదాగారు తమ పినతండ్రికి మంచి సహయోగిగా ఉండేవారు.

## భక్తి పరాకాష్ఠ (చరమ స్థితి)

దాదాగారిలో భక్తి సంస్కారము ఎంత పక్కాగా ఉండినదంటే ఎటువంటి సమయ - సందర్భాలలోనైనా వారి కర్మలలో భక్తి మెరుపు స్పష్టముగా గోచరించేది. వారు తమ లౌకిక పుత్రికలకు, వారి సోదరుని పుత్రికకు వివాహములు జరిపించారు, ఆ సమయములో వారు కట్నముగా ధనము-కనకము-వజ్ర వైఢూర్యములు, ఇతర లక్షలు విలువ చేసే సామానుతో పాటు శ్రీమద్భగవద్గీతను వెండితో తయారుచేసిన ఒక మంటపమును కూడా విశేష కానుక రూపములో ఇచ్చారు. ఇందువలన వధూవరుల జీవితాలలో కూడా భక్తి భావముండాలని భావించేవారు. వివాహ సమయాలలో కూడా తమ లౌకిక గురువును ఆహ్వానించి తీసుకొని వచ్చేవారు. వివాహముకు కూడా ఒక సత్సంగ రూపమునిస్తూ ఉండినారు. అనగా ఆ సమయములో కూడా వాతావరణమును ధార్మికముగా తయారుచేస్తూ ఉండినారు. ఇతరులతో పోలుస్తే వివాహమును సాటిలేని రీతిగా సంపన్నము చేసేవారు.

దాదాగారి భక్తి భావనా పరిచయము ఈ ఉదంతము ద్వారా కూడా లభిస్తుంది. లక్షాధికారిగా ఉండినను, లౌకికదృష్టితో ఒక ప్రసిద్ధ కృపలాని కులమునకు చెందినవారై ఉండినను, వారు తమ ప్రియమైన పుత్రిక పుట్టూ వివాహము బోధ్‌రాజ్ అను సామాన్య కుటుంబములోని వ్యక్తితో జరిపించారు. బోధ్‌రాజ్ ఒక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసేవారు. దాదా కుమార్తె సుశీలవతి, శోభానీయముగా ఉండేది. సుఖాలలో పెరిగినది. అయినప్పటికీ దాదా వారి కుమార్తె వివాహమును ఒక ధనాఢ్య కులములోని యువకునితో జరిపించక బోధ్‌రాజ్‌తో జరిపించారు. ఎందుకనగా బోధ్‌రాజ్ ధర్మప్రియుడు. వారు చిదాకాశి మఠములో తమకు గల ప్రేమ, తత్పరత వలన విశేషముగా యోగీరాజ్ అను పేరుతో ప్రసిద్ధముగా ఉండేవారు. అనగా దాదాగారు తమ పరివారములో భక్తి

వాతావరణమును నిర్మించి ఉంచుటకు ఈ అడుగు వేశారు. అయితే వారు చేసిన ఈ కార్యము వలన వారి కులములో చాలా అలజడి కలిగించింది. చాలామందిలో ఇది ఒక పెద్ద చర్చా విషయైపోయింది - దాదా తమ ఉన్నతమైన కులమును వదలి వేరే కులమునకు చెందిన ఒక సాధు తుల్యుడైన వ్యక్తితో తమ పుత్రిక వివాహమును ఎందుకు జరిపించారు? దాదాగారి పత్ని శ్రీకృష్ణుని అనన్య భక్తురాలు. వారి కోడలిలో కూడా భక్తి సంస్కారము పక్కాగా ఉండినది. బాబా వద్ద విస్తృతమైన ధన సంపదలున్నను, దాదాగారిలో విలాసవంతమైన సంస్కారముండేది కాదు. మీదుమిక్కిలి వారి జీవిత విధానము ద్వారా ఒక ఎడతెగని శ్రేష్ఠమైన, సౌశీల్యము కలిగిన ధర్మ ప్రియమైన వ్యక్తి అను భావము కలిగేది.

బ్రహ్మకుమారి మనోహర్ ఇంద్రగారు ఆబూ పర్వతములో జ్ఞాన సరోవర్ ఇన్‌చార్జిగారు బోధ్‌రాజ్‌తో దాదాగారి కుమార్తె పుట్టూ వివాహము గురించి ఇలా చెప్తున్నారు.

నేను దాదాగారిని, వారిని లౌకిక పరివారమును చాలాసార్లు చూశాను. దాదాగారి ఒక ఇల్లు మా ఇంటికి దగ్గరలో ఉండేది. దాదాగారి ఒక లౌకిక పుత్రుడు నారాయణ, నా లౌకిక సోదరునితో చదువుకునేవారు. దాదాగారి లౌకిక కుమార్తె పుట్టూ వివాహము బోధ్‌రాజ్‌తో జరిగినప్పుడు నేను ఆ వివాహమును నా కనులారా చూశాను, ఆ వివాహములో విశేషత ఏమంటే - అందులో శబ్ధాలు, కేకలు, కోలాహలము, స్థూలత లేక ఘోరమైన ప్రాపంచికత కనిపించలేదు. మీదు మిక్కిలి ఆ వివాహము కలియుగములో ఎవరో దేవీ - దేవతల వివాహము జరిగినట్లుండినది. ఆ సమయములో దృశ్యము నా మనసు పై చాలా లోతైన ప్రభావము ఏర్పరిచింది. నా మనసులో, ఈ విచారము ఎందుకు కలిగిందంటే నాకు ఈనాటి మనుష్యుల వలె వికారి జీవితము ఇష్టముండేది కాదు. దాదా కుటుంబములోని సాత్విక వాతావరణము నా మనసును చాలా ఆకర్షిస్తూ ఉండినది.

దాదా జీవితము ఈ ప్రకారముగా ఉండినది. కలకత్తాలో వారికి వజ్రాల దుకాణముండేది. బొంబాయికి కూడా వారు నగల వ్యాపార సంబంధముగా వస్తూ - పోతూ ఉండినారు. కలకత్తా, బొంబాయి కాకుండా వారికి హైదరాబాదు(సింధ్)లో కూడా ఒక ఇల్లుండేది. అచ్చట వారు చాలా కాలముగా ఉండేవారు. ఈ మూడు స్థానాలలో వారి జీవితము రాజుల జీవితము వలె సుఖమయముగా జరిగిపోతూ ఉండేది. అయినను దాదాగారిలో ప్రభు నిష్ఠ, దానవీరత మొదలైన వికసిత భావములుండేవి, ఇలా మంచి భావములుండినా, ఇల్లు - వాకిలి వదిలి వానప్రస్థులయ్యే సంకల్పము వారిలో ఉండేది కాదు.

దాదాగారి వయస్సు సుమారు 60 సంవత్సరములు అయినప్పుడు వారి పత్ని యశోద వారితో - " ఇప్పుడు మనము వానప్రస్థులమై ఏదైనా ఏకాంత స్థానములో కూర్చుండిపోవాలి " అని చెప్పింది. అయితే దాదాగారు వారితో కొంచెము ఆగు. ఇప్పుడే కాదు. ఇప్పుడిన్ని లక్షలు సంపాదించాను. ఇవి కాక ఇంకా ఇన్ని లక్షలు సంపాదించనీ, ఆ తర్వాత మనము వానప్రస్థులైపోతాము. దాదాగారు ధన సంపాదనలో చాలా సిద్ధ హస్తులు. ఇంకా మూడు - నాలుగు సంవత్సరాల వరకు ధనము సంపాదించి, బాగా దానధర్మాలు చేసిన తర్వాత, శేష జీవితమును నిరాధారముగా దైవ భక్తిలో గడపాలని వారు ఆలోచించేవారు. కాని ' నరుని మనసు వేరే, సాహెబ్ మనసు వేరు ' (నరుడొకటి తలుస్తే దైవము మరొకటి తలుస్తాడు, తానొకటి తలుస్తే దేవుడు మరొకటి తలుస్తాడు) ఆ ప్రయత్నముగా ఏదో ఈశ్వరీయ ప్లాను అనుసారము దాదాగారి మనో భావాలు ఈ ప్రపంచము నుండి భిన్నమైపోయాయి. వారికి అంతర్ముఖిత అనుభమవుతూ వచ్చింది. వారికి ఏకాంతము ప్రియమనిపించుట ప్రారంభమైంది. మనన - చింతనలో గడిపేవారు.

## దాదాగారికి దివ్య చక్షు వరదానము

ఒక దినము వారు బొంబాయిలో బాబుల్‌నాథ్ మందిరమునకు ఎదురుగా ఉన్న తమ ఇంటి ముందున్న విశాలమైన స్థలములో జరుగుచున్న సత్సంగములో కూర్చొని ఉండినారు. అప్పుడు వారికొక సాటిలేని ఆంతరిక అనుభవము జరుగుట ప్రారంభమైంది. వారు సత్సంగము నుండి లేచి తమ గదిలోనికి వెళ్లిపోయారు. అక్కడ కూర్చుని వారు ఒక అలౌకిక నషా వంటి అనుభవము చేస్తూ ఉండినారు. వారికి దేహ భావము లేకుండా ఉండినది. ఆ స్థితిలో వారికి మొట్ట మొదట విష్ణు చతుర్భుజుని దివ్య సాక్షాత్కారమయింది. వారి గురువుగారే ఈ దివ్య సాక్షాత్కారము చేయించారని దాదాగారు అనుకున్నారు. కనుక వారు తమ గురువు దగ్గరకు వెళ్లి చాలా సంతోషముగా ఈ వృత్తాంతమంతయు వినిపించారు. కాని గురువుగారి హావ - భావముల ద్వారా, వారికీ విషయములేవియూ తెలియవని పూర్తిగా వీటికి అపరిచితులని, దివ్య సాక్షాత్కారము చేయించు సామర్థ్యము వీరికి(గురువు) లేదని వారు గ్రహించారు. కనుక వారి మనసు ఇప్పుడు వాస్తవానికి అందరికీ సమర్థుడైన పరమపిత పరమాత్మ వైపు తిరిగింది. దాదాగారి మనసులో దివ్య దృష్టి, దివ్య బుద్ధిదాత కేవలము పరమాత్మ ఒక్కరేనని, వారినొక్కరినే సత్యమైన సద్గురువుగా అంగీకరించాలని

నిశ్చయమయింది. పరమపిత పరమాత్మయే వారికి దివ్య- చక్షువును వరదాన రూపములో ఇచ్చారని అనుభవమయింది.

## జ్యోతిర్లింగ స్వరూపుడైన శివపరమాత్ముని మరియు కలియుగ సృష్టి మహావినాశనముల దివ్యసాక్షాత్కారములు

ఈ సంఘటన జరిగిన కొంత కాలమునకు దాదా వారణాసికి_వెళ్లిపోయారు. అక్కడ ఒక మిత్రుని తోటలో కూర్చుని ప్రభుచింతన చేసేవారు. అచ్చట ఏకాంతముగా కూర్చుని వారు ప్రభుచింతన చేయునప్పుడు వారికి ప్రతి నిత్యము ఒక నూతన అనుభవము, దానితో పాటు అనేక దివ్య సాక్షాత్కారములవుతూ ఉండేవి. అప్పుడు వారు తమ ఇంటికి వ్రాసిన ఉత్తరాల ద్వారా ఈ విషయాలు స్పష్టముగా తెలుస్తూ ఉండేవి. బ్రహ్మాకుమారి బృజేంద్రగారు (బాబాగారి లౌకిక కోడలు) ఇలా చెప్తున్నారు - ఒక లేఖలో దాదాగారు ఇలా వ్రాశారు - "ఖజానా చాలా ఉన్నది, నేను పొందుకుంటున్నాను, పొందుకుంటున్నాను " మరో ఉత్తరములో ఇలా వ్రాశారు - "తాళం చెవి లభించింది, పొందుకున్నాను, పొందుకున్నాను" ఈ విధముగా మాకు దాదాగారు 5 ఉత్తరాలు వ్రాశారు. ఈ దినాలలోనే దాదాకు అనేక అలౌకిక అనుభవాలయ్యాయి. ఆ స్థితిలో దాదా ఇలా వ్రాశారు - " ఏదైతే పొందాలనుకున్నానో అది పొందుకున్నాను. ఇక పొందుకోవలసింది ఏముంది?" ఒక దినము దాదాకు నిరాకార జ్యోతిర్లింగ రూపులైన శివపరమాత్ముని సాక్షాత్కారమయింది. అంతేకాక కలియుగ సృష్టి వినాశనము కూడా సాక్షాత్కారమయింది. అందులో తయారుచేయబడిన అతి భయంకరమైన బాంబులు కూడా చూశారు. ఆ బాంబుల విస్ఫోటము నుండి సహించలేని అత్యంత ప్రమాదకరమైన అగ్నిజ్వాలలు వెలువడుతూ ఉండినాయి. 5 వేల సంవత్సరాల క్రితము మహాభారత యుద్ధములో ఏ అస్త్రములైతే ప్రయోగింపబడి, మహాభారత గ్రంధములో ఆగ్నేయాస్త్రము(అగ్ని బాణము), బ్రహ్మాస్త్రము, ముసలములు అని వర్ణింపబడినవో అవి ఇవే అని, వీటి ద్వారానే అమెరికా, యూరోపువాసుల వినాశనము జరుగుతుందని వారికనిపించింది.

దాదాకు ఈ సాక్షాత్కారములు జరిగినప్పటికింకా అమెరికా ఆటంబాంబు, హైడ్రోజన్ బాంబులను హిరోషిమా, నాగసాకి పట్టణాల పై ప్రయోగించలేదు. అంతేకాక అప్పటికింకా విజ్ఞానవేత్తలు ప్రయోగశాలలోనే వాటిని ప్రయోగిస్తూ ఉండినారు. అప్పటికి రష్యా, అమెరికా దేశాలు మిత్రదేశాలుగా ఉండేవి. జపాన్, జర్మనీ దేశాలకు విరుద్ధముగా ఈ రెండు దేశాలు సంయుక్తముగా యుద్ధము చేస్తూ ఉండినాయి. అప్పుడు దాదాకు పరమపిత అడ్వాన్స్‌గా సాక్షాత్కారము చేయించారు ముమ్ముందు అనగా భవిష్యత్తులో ఈ రెండు దేశాలు (రష్యా, అమెరికాలు) పరస్పరము శత్రువులుగా మారుతాయి, ప్రపంచ యుద్ధము జరుగుతుంది, అది అంతిమ యుద్ధమవుతుంది, ఈ యుద్ధములో ప్రయోగించు అస్త్రశస్త్రముల ద్వారా చాలా కొద్ది సమయములోనే ఒక అగ్ని జ్వాలలో భారతదేశము తప్ప ఇతర దేశములన్నిటిలో ఒక మహావినాశనము జరిగిపోతుంది.

భగవద్గీతలో ప్రసిద్ధి గాంచిన అర్జునుని వలె దాదా ఇది కూడా సాక్షాత్కారములో చూశారు - " సృష్టిలో మహావినాశనము జరుగుట వలన దీపపు పురుగులు దీపము వైపు పరుగులు తీసినట్లు, కోట్ల కొలది ఆత్మలు పరంధామమునకు వాపసు వెళ్లుచూ ఉండినవి. దాదా దివ్యదృష్టిలో భారతదేశములో జరగబోవు భయంకరమైన గృహయుద్ధములు, ప్రకృతి ప్రకోపాలు కూడా అడ్వాన్స్‌గా చూశారు. వినాశ కాలములో జరగబోవు అత్యంత భయము కలిగించు ఈ దృశ్యములను చూసి దాదా కంపించసాగారు. అంతేకాక ఒక చాలా పెద్ద వరద వచ్చుట కూడా చూశారు. జీవప్రాణులన్నియు అత్యంత భయభీతులతో తమ - తమ ప్రాణ రక్షణకై అటు - ఇటు పరుగెత్తుతూ ఉండినవి. అయినను వాటికి రక్షణ లభించలేదు. మరొకవైపు అగ్ని తన మహాభయంకరమైన రూపమును ధరించి నగరాలను, జీవప్రాణులన్నింటిని భస్మము చేస్తూ ఉండినది. ఇంకోవైపు భీకరమైన ఉరుములు, మెరుపుల శబ్ధముతో రోకటిలావు వర్షపుధారలు కురుస్తూ ఉండినవి. మరోవైపు భూమి కంపించి చీలిపోతూ ఉండినది. అన్నిచోట్ల ప్రజలు భయకంపితులై హా-హాకారములు చేస్తూ ఉండినారు. ప్రాణ రక్షణకై పరుగెత్తుతూ ఉండినారు. ఎవరి కనుల నుండి ఎప్పుడు కూడా ఎవ్వరూ కన్నీటిని చూడలేదో ఆ దాదా కనుల నుండి అశ్రుధారలు ప్రవహిస్తూ ఉండినవి. వారి నోటి నుండి - " ఓ ప్రభు ఇక చాలించండి, చాలించండి ప్రభూ" - ఇంత భయంకరమైన వినాశనమా !! ఇప్పుడు నాకు మీ మోహిని రూపమును చూపించండి, అను మాటలు వెలువడినాయి.

## వ్యాపారము నుండి విశ్రాంతి

భవిష్యత్తులో జరగబోవు మహావినాశనమును చూచి దాదాగారి మనసు ఇప్పుడు తమ వ్యాపారము నుండి దూరమైపోయింది. కనుక వ్యాపారమును చాలించుటకై వారు అక్కడ నుండి కలకత్తాకు పోయారు. వారికిప్పుడు వజ్రములన్నియు రాళ్ల వలె కనిపించసాగాయి. రత్నాల వ్యాపారమును అసత్య వ్యాపారమని అన్నారు ! వారు తమ భాగస్వామితో - " ఇక నాకు సెలవియ్యండి", అని దాదాగారు అన్నారు. అందుకు భాగస్థుడు - " అదెలా వీలవుతుంది?" అని అన్నారు. ఎందుకనగా ఆ భాగస్థునికి ఏ రాజు పరిచయము కూడా లేదు. దాదా వ్యాపారమును వదిలేస్తే వ్యాపారము చేయుట చాలా కష్టమని భాగస్థుడు ఆలోచించసాగాడు. అంతేకాక ఆ భాగస్వామి ఇలా కూడా ఆలోచించి ఉండవచ్చు - దాదా ఎందుకు చాలించుకుంటున్నారో, తమ భాగానికి ఎంత డబ్బు ఇవ్వవలసి వస్తుందో అని రకరకాలుగా ఆలోచించాడు. కాని దాదా ఆ భాగస్థునికి సాంత్వన(తృప్తి) కలుగజేస్తూ - నేను నీతో తప్పు అభిప్రాయము వలన వ్యాపారము నుండి విడిపోవుట లేదు. కాని ఇప్పుడు నాకీ వ్యాపారము అసత్యమైనదిగా అనిపిస్తున్నది. ఈ కలియుగ సృష్టి మహావినాశనము కానున్నదని ఈశ్వరీయ శబ్దములు వినిపించాయి. కనుక ఇప్పుడు నేనీ ధనమును ఈశ్వరీయ సేవలో ఉపయోగించాలి. ఇప్పుడు నేను కూర్చుని, నా భాగమెంత అని లెక్క కట్టను, అడగను. మీరు తర్వాత మీ వకీలును సంప్రదించి, మీకు ఏది ఉచితమని తోస్తే ఆ లెక్క ప్రకారము చేయండి.

ఇంతకుముందు పాఠకులకు తెలిపాను - దాదాగారి పినతండ్రి ఒకరు కాకామూల్‌చంద్ పేరుతో దాతగా ప్రసిద్ధి గాంచినవారు. దాదాగారు అతనికి ' మీ దానవ్రతము సదా నడుస్తూ ఉంటుంది ' అని అతనికి మాట ఇచ్చారు. దాన కర్మలో దాదా అతనికి చాలినంత ధన సహాయోగము చేసేవారు. కలకత్తాలో తన వాటాను గురించి భాగస్వామితో సంప్రదింపులు జరుపుచున్న సమయములోనే సింధు నుండి 'కాకా' చాలా జబ్బుపడి ఉన్నాడని దాదాకు ఒక టెలిగ్రాము వచ్చింది. దాదా తన వాటాను గురించి భాగస్వామితో ఏ లెక్కలు అడుగలేదు. తమ భాగస్థుని వకీలు ద్వారా లెక్కలు ఫైసలా చేసుకునే (తెంచుకునే) సంబంధములో ఏ కాగితములు లభించాయో అవే సరియైనవిగా అంగీకరించి దాదా తమ ఇంటికి ఒక టెలిగ్రాము ఇచ్చారు. అందులో - " అల్లిఫ్‌కు (నాకు) అల్లా లభించాడు. బే (నా భాగస్థునికి)కు అసత్యపు చక్రవర్తి పదవి లభించింది. అలిఫ్‌కు(నాకు) టెలిగ్రాము వచ్చింది, రైలులో బయలుదేరుతున్నాను.

ఇక్కడ అలిఫ్ అనగా మొదటి వ్యక్తి అనగా దాదా, బే అనగా వారి భాగస్థుడు! ఈ టెలిగ్రాము చూచి దాదాకు ఏమయిందో అని మేము ఆలోచనలో పడ్డాము కలకత్తా నుండి తిరిగి వచ్చేసరికి, వారి జీవితము పూర్తిగా మారిపోయి ఉండినది.

## మృత్యుదశను సాక్షాత్కారము చేసుకొనుట

నేను మూల్‌చంద్ జబ్బును గురించి చెప్తూ ఉండినాను కదా. దాదా సింధ్‌కు చేరుటకు ముందే కాకామూల్‌చంద్ శరీరమును వదిలేశారు. వారు మరణించిన తర్వాత ఒక దినము దాదా వారి దుకాణములో ఏకాంతముగా కూర్చుని ఉండినారు. అప్పుడు వారికి మూల్‌చంద్ కాకా మృత్యు దశ సాక్షాత్కారము జరిగింది. ఆత్మ మస్తకము నుండి వేరవుతూ పోయింది. ఆత్మ (సత్తా) శరీరమును వదలుతూ - వదులుతూ మస్తకము నుండి కాలిబోటన వ్రేలు వరకు వచ్చింది. మరలా థర్మామీటరులోని పాదరసము వలె మెల్లమెల్లగా పైకి పోతూ పోతూ మస్తకము వరకు వచ్చేసింది. ఈ విధముగా వారికి మృత్యుదశ సాక్షాత్కారమయింది. మూల్‌చంద్‌కాకా మృత్యుదశ సాక్షాత్కారమైన తర్వాత సుమారు ఒక వారములోపే దాదాకు మరొక సాక్షాత్కారము జరిగింది. అందులో దాదా ఎదుట అగుపించి " అహం చతుర్భుజ్ తత్త్వమ్ " (నేను చతుర్భుజుడను, నేనే నీవు) అని పలికాడు. అంతేకాక శ్రీకృష్ణుడు, జగన్నాథుడు, బద్రీనాథుడు, కేదారనాథుడు మాటిమాటికి కన్పించి వారు కూడా ఇదే విధముగా పలికారు. ఈ సాక్షాత్కారముల ద్వారా దాదాకు చాలా సంతోషము కలిగింది. కాని ఈ మాటల గురించి దాదా ఇలా ఆలోచించసాగారు - ' నాకు తతత్వం అని ఇవ్వబడిన వరదానమునకు యథార్థమైన అర్థమేది? ఈ సాక్షాత్కారములు నాకు చేయించినదెవరు?ఆ దినాలలో దాదాగారి గురువు కూడా వచ్చి ఉండినారు. దాదాగారు వారి ఆగమన సమయములో 25వేల రూపాయలు ఖర్చు చేశారు. వారు ఒక పెద్ద సభ కూడా ఏర్పాటు చేశారు. అందులో చాలా మంది కూర్చుని ఉండినారు. అయితే నాకు దాదాగారు కూర్చుని లేచే తీరు చాలా ప్రత్యేకమనిపించింది. దాదా సాకారులే అనగా శరీరమును ధరించిన వారే కాని నాకు వారు శరీరము నుండి వేరుగా కనిపించారు. గురువు గారు ఉపన్యసిస్తూ ఉండినారు. కాని దాదా సభ

నుండి లేచి వెళ్లిపోయారు. అంతకుమునుపు ఎప్పుడు కూడా దాదా అలా లేచి వెళ్లలేదు. నేను దాదానే గమనిస్తూ ఉండినాను. నేను యశోదగారికి అనగా దాదాగారి ధర్మపత్నిని వారి వద్దకు పంపాను. యశోదగారు వెళ్లిన పిదప నాకు కూడా వెళ్లాలనిపించింది. నేను దాదాగారి గదిలోకి వెళ్లాను. నేను బాబా వద్ద కూర్చుండిపోయాను. యశోదగారు, సభలోనికి వెళ్లిపోయారు.

## విశ్వ చరిత్రలో ఒక అత్యంత మహత్వపూర్ణమైన వృత్తాంతము

దాదాగారి కోడలైన బృజేంద్రదాదిగారు ఇంకా ఇలా చెప్తున్నారు - బాబా నేత్రాలలో ఎంత ఎరుపుదనము ఉండినదనగా, ఆ కనులలో ఎర్రని బల్బులు వెలిగినట్లుండినాయి. వారి ముఖమండలము కూడా పూర్తి ఎర్రగా ఉండినది. గది కూడా ప్రకాశవంతమైపోయింది. నేను కూడా శరీర భావము నుండి వేరై అశరీరిగా అయినట్లయ్యాను. ఇంతలో పై నుండి ఒక శబ్ధము వచ్చినట్లనిపించినది. దాదా నోటి నుండి వేరెవరో మాట్లాడుచున్నట్లు అనిపించింది. ఆ శబ్ధము మొదట చాలా నెమ్మదిగా, సన్నగా ఉండి తర్వాత మెల్లమెల్లగా ఎక్కువైంది. ఆ శబ్ధములిలా వినిపించాయి.

" నిజానంద స్వరూపం శివోహం శివోహం
జ్ఞానస్వరూపం, శివోహం శివోహం
ప్రకాశ స్వరూపం శివోహం శివోహం "

తర్వాత దాదా నేత్రములు మూసుకున్నాయి. అప్పటి నుండి ఇప్పటి వరకు నేనా దృశ్యమును మరవలేను, ఆ శబ్ధములను కూడా మరవలేను. ఆ వాతావరణము కూడా మరవలేనిది. ఆ సమయములోని నా అశరీరి స్థితి కూడా నాకు చాలా బాగా గుర్తున్నది.

దాదా నేత్రములు తెరుచుకున్న పిదప వారు పైకి - క్రిందికి గది నలువైపులా ఆశ్చర్యముతో చూడసాగారు. వారు ఏ దృశ్యమునైతే చూచారో ఆ స్మృతిలో లీనమై తన్మయులైపోయారు. అప్పుడు నేను " బాబా, మీరు ఏమి చూస్తున్నారు ?" అని అడిగాను. అందుకు బాబా " ఎవరు? ఆ ప్రకాశము (లైటు/Light). ఏదో ఒక శక్తి (మైటు/Might). అదేదో క్రొత్త ప్రపంచము పైన చాలా దూరముగా, నక్షత్రాల వలె ఎవరో ఉండినారు. ఆ నక్షత్రాలు క్రిందికి వచ్చినప్పుడు ఒక్కొక్క నక్షత్రము రాజకుమారుడుగా, ఒక్కొక్క నక్షత్రము రాజకుమారిగా అవుతూ ఉండినారు. ఒక శక్తి స్వరూపము, ప్రకాశ స్వరూపము నాతో - " ***నీవు ఇటువంటి ప్రపంచమును తయారు చేయాలి*** " అని చెప్పింది. అయితే ఎలా తయారుచేయాలో తెలుపలేదు. నేను ఆ ప్రపంచమును ఎలా తయారుచేసేది ! ! అలా చెప్పిందెవరు - ఏదో ఒక శక్తి (మైట్).

## దాదా శరీరములో ప్రవేశించిన ఆ ప్రకాశ శక్తి స్వరూపమైన పరమపిత పరమాత్మ శివ

ఇప్పుడు దాదా చాలా లోతైన ఆలోచనలలో మునిగిపోయారు. వారు లోతుగా ఆలోచిస్తూ మధ్య - మధ్యలో - ఆ లైటు ఎవరు ? నాకు ఇటువంటి జ్ఞానయుక్త దివ్యసాక్షాత్కారము చేయించిన శక్తి ఎవరు ? ఈ సాక్షాత్కారము వెనుకగల రహస్యమేది? అని అంటూ ఉండినారు. దాదా కుటుంబములోని వారు కూడా దాదాకు ఏమైందో తెలియడము లేదే...... ..అని ఆలోచించసాగారు. ఇప్పుడు దాదా చాలా అంతర్ముఖులైపోయారు. వారు ఆత్మ చింతనలోనే లీనమైనట్లు కనిపించేవారు. పోను పోను స్వయం దాదాకే స్పష్టముగా ఈ రహస్యము తెలిసిపోయింది - పరమపిత పరమాత్ముడైన శివుడే తన శరీరములో ప్రవేశించి తన పరిచయమునిచ్చారని, వారే దాదాకు కలియుగ సృష్టి వినాశనమును, రాబోయే సత్యయుగ సృష్టిని కూడా సాక్షాత్కారము చేయించారని ఆ పావన సృష్టి స్థాపన కొరకు తనను నిమిత్తముగా చేశారని అనగా తనను మాధ్యమముగా (Medium)కావాలనే నిర్దేశమిచ్చారని తెలిసిపోయింది.

### సింధ్ హైదరాబాదులో విచిత్రమైన సత్సంగపు సందడి(ధూమ్)

బ్రహ్మాకుమారి బృజేంద్రగారు ఇలా వ్రాస్తున్నారు - ఇప్పుడు దాదాగారు చాలా దినముల నుండి బయటకు వెళ్లుట కూడా మానేశారు. కుటుంబ సభ్యులమైన మేమందరము చిన్న - పెద్ద కలిసి ఇంటిలోనే ఒకచోట చేరేవారము. దాదా తెలిపే ఆత్మ జ్ఞానమును వినేవారము. ఈ ఆత్మ జ్ఞానములో ఎంత శక్తి ఉండినదనగా, అది వింటూనే మా మనసులో ధారణైపోయేది. కొద్ది దినాలలోనే దాదాగారి దూరపు బంధువులు కూడా రాసాగారు. తమ అంతర్మాతలో గుప్తమైన జ్ఞానశబ్ధములు విని దాదాగారికి గీతలో ఇంకా ఎక్కువగా శ్రద్ధ కలిగింది. కనుక వారు గీతా జ్ఞానమును వినిపించేవారు. ఇప్పుడు వారి ద్వారా గీతా జ్ఞానమును వినిపిస్తూ - వినిపిస్తూ గీతా భగవానుడైన శివుడు మాతలను

మేల్కొలుపుటకు కల్ప క్రితము వలె స్వయం వారే సాక్షాత్కారములు చేయించసాగారు. వారి సత్సంగములో చేరువారికి శ్రీకృష్ణుని సాక్షాత్కారము, కలియుగ సృష్టి మహావినాశ దివ్య సాక్షాత్కారములు, రాబోయే సత్యయుగ దైవీ ప్రపంచ దివ్య సాక్షాత్కారములు కాసాగాయి. దాదాగారి వద్ద సత్సంగమునకు వెళితే సాక్షాత్కారములవుతాయి అని పట్టణమంతా సందడి వ్యాపించింది. ఇప్పుడు దాదాగారి మిత్రులు, బంధువులే కాక ఇతర కన్యలు, పురుషులు కూడా వచ్చుట మొదలైంది. సాక్షాత్కారాలు చేయించేది దాదాయే అని అందరూ అనుకున్నారు. ప్రారంభములో సాక్షాత్కారములైనప్పుడు దాదా కూడా ఈ సాక్షాత్కారములు చేయించేదెవరు ? అని ఆలోచనలో పడ్డారు. ఆ తర్వాతనే దాదాకు కూడా తనకు సాక్షాత్కారములు చేయించి తన ద్వారా ఇతరులకు సాక్షాత్కారములు చేయించేది స్వయం పరమపిత పరమాత్మయే అని తెలిసింది.

సత్సంగములో జ్ఞానము వినుటకు వచ్చు వారిలో ఒక గొప్ప ధనవంతుల కుటుంబములోని మహిళ ఉండేది. ఆమె పేరు రుక్మిణి . ఆమెను హైదరాబాదులోని గొప్ప ఇంటిలోని కోడలిగా భావించేవారు. ఆమె మామగారు అచ్చట విశిష్టమైన పేరు ప్రఖ్యాతులున్న వ్యక్తులలో ఒకరిగా గౌరవించేవాడు. కాని ఆ మహిళ యొక్క భర్త అకాలమృత్యువు పాలయ్యారు. అందువలన ఆమె చాలా దుఃఖముతో, అశాంతిగా ఉండేది. అకస్మాత్తుగా దాదా సత్సంగము మహిమ విని ఆమె దాదా వద్దకు వచ్చింది. అప్పుడు దాదా ప్రవచనాల ప్రభావము దాదాగారి అలౌకిక ప్రకాశము(ఆరా) యొక్క ప్రభావము ఆమె పై చాలా గాఢముగా లోతుగా ఏర్పడింది. అంతేకాక ఆమెకు తన జీవితములో అత్యంత దుఃఖమునకు బదులు అతీంద్రియ సుఖము అనుభవమయ్యింది. కనుక ఆమె కూడా ఇతర జనుల వలె ఆమె స్వజనులకు, బంధువులకు " పదండి, పదండి ఓం బాబా వద్దకు. వారిలో ఏదో ఒక గుప్త శక్తి ఉన్నది. వారి వచనాలలో అమృతము కురుస్తున్నది. ఆ వచనాలు సంతప్త (బాధపడు) హృదయాలకు ఒక అలౌకిక శీతలతనిస్తుంది. వారి మస్తకము ఒక దివ్య తేజస్సుతో ప్రకాశిస్తున్నది. వారి దృష్టిలో ఏదో ఒక అలౌకిక ప్రకాశమున్నది. ఆ మాత యొక్క దుఃఖకరమైన జీవితములో ఒక అద్భుత పరివర్తన జరిగింది. ఇది చూసి ఆమె అనుభవము విని ఆమె స్వ జనులు, సంబంధీకులు రావడము ప్రారంభించారు. ఆ మాతకు గోపి అను లౌకిక వివాహిత కుమార్తె ఉండినది. ఆమె కూడా ఆమె తల్లి సత్సంగమునకు వచ్చింది. ఓం బాబా (దాదా) ముందుకు వెళ్తూనే ఆమెకు నేను బాబా(దాదా)శరీరములో గుప్త రూపములో వచ్చిన భగవంతునితో కలుస్తున్నాను అని అనుభవమయ్యేది. వారికి బాబా మాధ్యమము(Medium) ద్వారా శ్రీ కృష్ణుని అనుభవమయ్యేది. ఆమె చాలా సార్లు దేహ భావమును మరచిపోయి స్వయంను ఆత్మ రూపములోని ఒక జ్ఞాన గోపి అని భావించేది.

## ఈశ్వరీయ జ్ఞాన మెరుపు (ఝలక్)

ఈ విధముగా ఈశ్వరీయ జ్ఞానము ద్వారా అతీంద్రియ సుఖమును అనుభవము చేస్తూ అనేకమంది నర-నారీలు (స్త్రీ - పురుషులు) ఆత్మిక ఉన్నతిని చేసుకుంటూ ఉండినారు. ఆ దినాలలో బాబా ఇచ్చే జ్ఞానము ద్వారా అనేక అనుభవాలు జరిగేవి. అందులో ఒక అనుభవపు మెరుపు(ఝలక్)ను హృదయపుష్పగారు ఈ విధముగా తెలిపారు.

" బాల్యము నుండి నాకు ఒక సంస్కారముండేది - ఎప్పుడైనా మా బంధువులలో ఎవరిదైనా వివాహమవుతుందనే వార్త నాకు తెలుస్తూనే నాకు చాలా దుఃఖము కలిగేది. వివాహమంటేనే నాకు (ఘృణ) అసహ్యభావముండేది. అంత ఘృణ ఎందుకో నాకు అర్థమయ్యేది కాదు. నేను వివాహము చేసుకోవలసిన దినము సమీపమునకు వచ్చే కొలది, నేను చాలా ఏడుస్తూ ఉండినాను (బహుశా అంతః చేతనలో నిర్వికారి జీవితము గడుపుటకు ఉత్కంఠత, తీవ్రమైన ఆకాంక్ష ఉండేది) చివరికి నా వివాహ సమయము వస్తూనే నాకు మృత్యువు ఆసన్నమైన దినములా అన్పించింది. నా వివాహమేమో జరిగిపోయినది. కాని నా భర్త పట్ల నా దృష్టిలో వికారీ భావము కొద్దిగా కూడా లేదు. నా భర్త జబ్బుతో ఉండినాడు. నేను ఒక నర్సు వలె అతని ఆలనా - పాలనా చూస్తూ సేవ చేస్తూ ఉండినాను. కాని నా మనస్సులో ఎప్పుడు కూడా మోహభావము అనగా పతి -పత్ని సంబంధమైన భావము కలుగలేదు. చాలా సేవ చేసి చికిత్స చేయించినను, వివాహనంతరము ఆరు మాసముల లోపలే వారు దేహమును వదిలేశారు. నా తల్లిదండ్రులకు ఈ విషయము చాలా దుఃఖము కలిగించింది. నాకు కూడా చాలా దుఃఖము కలిగినది ఎందుకనగా ఆరు నెలల క్రితము నేను కన్యగా ఉండినాను. కాని ఇప్పుడు నన్ను ప్రజలందరూ విధవ దృష్టితో చూస్తారు. నా లౌకిక సోదరుడు 17 సంవత్సరముల తరుణావస్థలోనే శరీరమును వదిలేశాడు. ఈ దుఃఖము కూడా నా తల్లిదండ్రులకు ఏకైక కుమారుడు, అంతులేని ఆస్తికి ఉత్తరాధికారి(వారసుడు)గా అయ్యేవాడు. మాతా పితల దుఃఖము చూచి నా దుఃఖము ఇంకనూ అధికమయ్యింది. మాది ఒక ధనము-గౌరవము కలిగిన వంశము. కనుక మా దుఃఖ వృత్తాంతము హైదరాబాదులో

చాలా మందికి తెలిసిపోయింది. స్వయం బాబా కూడా మా కథ విని ఉండినాడు.

మా కథ ఇలా ఉండగా, రెండవ వైపు సింధ్‌లో ఓం బాబా సత్సంగమునకు ఎవరు వెళ్లినా వారికి పరమశాంతి అనుభవమవుతుందని అంతేకాక అనేకమందికి శ్రీకృష్ణుని సాక్షాత్కారము కూడా జరిగిందనే సందడి (ధూమ్) చాలా వ్యాపించినది. ఈ విషయము నాకు కూడా తెలిసింది. నేను ఆ మరుసటి దినమే బాబా సత్సంగము జరిగే చోటికి వెళ్లాను. బాబా వ్యక్తిత్వము ద్వారా శాంతి వర్షిస్తూ ఉండినది. అంతేకాక వారి ఎదుటకు వెళ్తూనే సుఖము అనుభవమవుతూ ఉండినది. బాబా నన్ను - నీవు ఎవరు ? నీవెవరో నీకు తెలుసా ? అని అడిగారు.

అందుకు నేను ఒక దుఃఖములో ఉన్న మనిషిని అని చెప్పాను. మరలా బాబా నన్ను అయితే ఈ ప్రపంచము దుఃఖ రూపమా? సుఖ రూపమా? చెప్పు అని అడిగారు. చాలా దుఃఖ రూపమని నేను చెప్పాను.

అందుకు బాబా " అచ్ఛా కూర్చో " అని అన్నారు. నన్ను తన ముందు కూర్చోబెట్టుకొని బాబా తమ చేతితో ఒక మనిషి చిత్రమును గీచి, దాని భృకుటిలో ఆత్మను చిత్రీకరించారు. ఆ చిత్రమును చూపి వారు నాకు ఇలా తెలిపించారు - " ఈ శరీరము వినాశనమయ్యే పంచతత్వాల బొమ్మ, కాని దీనిలో ఉండే ఆత్మ మనసు, బుద్ధి, సంస్కారములను కలిగి ఉంటుంది. చైతన్యమయింది. అంతేకాక అనాది, అవినాశి. బిడ్డా ! ఈ రెండు వేరు వేరు వస్తువులు. శరీరము కాలిపోతుంది కాని ఆత్మ కాలిపోదు. అది ఒక శరీరమును వదలి మరో శరీరములో ప్రవేశిస్తుంది. ఇప్పుడు చెప్పు - ఈ రెండింటిలో నీవెవరు? నీవు కాలిపోయే ఈ పంచతత్వములతో చేయబడిన శరీరమా? లేక అందులో ఉండే ఆత్మవా? అందుకు నేను బాబా - ఈ స్పష్టీకరణ ప్రకారము నేను ఒక ఆత్మను అని చెప్పాను. అప్పుడు బాబా - " బచ్చీ (అమ్మాయి) ఆత్మ స్వధర్మము శాంతి. అయితే ప్రకృతి ధర్మమును అనగా పరధర్మమును తన ధర్మముగా చేసుకొనుట వలన అశాంతి కలుగుతుంది. ఇప్పుడు చెప్పు - " నేను దుఃఖములో ఉన్న మనిషిని" అని అన్నదెవరు ? నీవు ఒక దుఃఖములో ఉన్న మనిషివా ? లేక శాంతిస్వరూప ఆత్మవా?

ఇది విని నేనొక శాంతిస్వరూప ఆత్మనని వినగానే నాకు చాలా సంతోషము కలిగింది. బుద్ధిని ఈ శరీర భావము నుండి తొలగించి అశరీరిగా అయిపో, నీ స్వధర్మ స్థితి అయిన శాంతి స్వరూపమైపో అని బాబా అన్నారు. వారు మరలా చూడు బిడ్డా ! నీవు ఎవరు, నీ స్వరూపమెలా ఉందో చూస్తున్నావా? ఇలా బాబా మాటలు వింటూ - వింటూ ఆత్మ స్వరూపములో స్థితమైపోయాను. శరీరమును మరచిపోయాను. ఈ మధ్యలో ఆత్మ బిందుస్వరూపమై శరీరము నుండి వేరవుతూ పై - పైకి ఎగిరిపోతూ ఉండుట, నేను చూచాను. తర్వాత ఆత్మ విస్మృతి నుండి స్మృతిలోనికి వస్తూ ఉన్నట్లు అనుభవమయింది. మేఘాలు చెదిరిపోగానే చంద్రుడెలా కనిపిస్తాడో, అలా అజ్ఞానమనే తెర తొలగిపోతూనే నాకు చాలా సంతోషము కలిగింది. సుమార రెండు గంటల సేపు నేను ఆ సహజ సమాధి స్థితి లేక ఆత్మ నిష్ఠ స్థితిలో గద్గదమై(రోమాంచితమై) కూర్చుని ఉండినాను, ఆ స్థితి నుండి కొంచెము క్రిందికి వస్తూనే బాబా నన్ను పిలిచి - " నీవెవరో ఇప్పుడు చెప్పు? అని అడిగారు. అందుకు నేను - " నేను ఒక ఆత్మను" బాబా మరలా - " నీవు ఇప్పుడు దుఃఖ స్వరూపమా? సుఖ స్వరూపమా? అని అడిగారు. అందుకు నేను - " నేను ఒక శాంతిస్వరూప ఆత్మను, సుఖ స్వరూప ఆత్మను. నా అంత సుఖముగా ఎవ్వరూ లేరు అని చెప్పాను. ఈ ప్రపంచము దుఃఖ స్వరూపమా? సుఖ స్వరూపమా? అని బాబా నన్ను అడిగారు. అందుకు నేను - " సుఖస్వరూపము " అని చెప్పాను.

అప్పుడు బాబా అచ్ఛా ఈ దినము ఈ పాఠమును పక్కా చేసుకో , రేపు రెండవ పాఠము చెప్తాను అని అన్నారు. ఆ సమయములో నా మనస్సు ఇలా పాడుతూ ఉండినది.

నీవు నాకు జ్ఞానము వినిపించావు, నిదురిస్తున్న హృదయమును మేల్కొలిపావు.

నీవు నాకు యోగము నేర్పించావు, మనిషి నుండి దేవతగా తయారుచేశావు

మేల్కొలిపి ఆత్మ నిష్ఠగా తయారుచేశావు

ఒక ఘడియలోనే యోగిగా తయారుచేశావు, నేను(అహం), నాది(మమ)

అను వాటి రహస్యము తెలిపించావు

అహం అంటే ఆత్మ, మమ అంటే ప్రకృతి దేహమనే సింహాసనము పై కూర్చోబెట్టావు

మేల్కొలిపి పవిత్ర మార్గమును చూపించావు

నేను బాబా వద్దకు వచ్చినప్పుడు లోలోపల ఏడుస్తూ వచ్చాను. ఇప్పుడు సంతోషముగా నవ్వుతూ ఇంటికి పోయాను. నా స్థితి, ఆత్మిక స్థితిలో హర్షితముగా ఉండినది. నాకు ఒక అలౌకిక నషా(మత్తు) వంటిది ఉండినది. నేను ఇంటికెళ్లి దుఃఖములో ఉన్న నా తల్లికి కూడా ఈ జ్ఞాన వార్తాలాపము వినిపించాను. నేను నా తల్లితో - " నీవెందుకు ఏడుస్తున్నావు? ప్రకృతితో తయారైన శరీరమేమో నశించేదే, అందుకొరకు ఏడ్వడమెందుకు? ఆత్మ ఏమో అజరము-అవినాశి. నీవు ఒక శాంతి స్వరూపానివి,............... నా తల్లికీ మాటలు చాలా బాగా నచ్చాయి. నీవు ప్రతి దినము వెళ్లి జ్ఞానము విని వచ్చి నాకు వినిపిస్తూ ఉండు అని నాతో చెప్పినది. ఒక దినము నేను బాబాకు నా లౌకిక తల్లిగారి దుఃఖ సమాచారమంతయు వినిపించాను. అందుకు బాబా సరే నేను ఆమె వద్దకు వస్తానని చెప్పారు. దయాళులైన బాబా దుఃఖితులైన ఉన్న నా తల్లికి శాంతినిచ్చుటకై వెంటనే బయులదేరి నా వెంట మా ఇంటికి వచ్చేశారు. ఆహా! బాబాను చూస్తూనే నా లౌకిక తల్లి ఒక సెకెండులోనే దేహ భ్రాంతిని మరచిపోయింది. ఆమెకు చతుర్భుజుడైన విష్ణువు సాక్షాత్కారమయింది. ఇప్పుడామె ముఖములో మానసిక శాంతి రేఖలు వెల్లివిరిచినాయి (స్పష్టముగా కనిపించాయి) ఆమె తన చేతులు జోడించి ధ్యానమగ్నమైపోయింది. ధ్యానావస్థ నుండి క్రిందికి వస్తూనే బాబా ఆమెకు కూడా జ్ఞానామృతము త్రాగించి శీతలము చేసేశారు. ఈ విధముగా ఇతర అనేకానేక స్త్రీ- పురుషులకు కూడా ఇచ్చట సత్యమైన మనశ్శాంతి లభించింది, ఈశ్వరీయ జ్ఞానము కూడా ప్రాప్తమయింది. వారికి దివ్య సాక్షాత్కారము కలిగి, ఇలా భగవంతుడే దుఃఖీ మాతలతో ఇలా అన్నారనిపించింది.

అధైర్యమందుకు మాతా! నేను గురుకులములోనికి వచ్చాను,
అధైర్యమందుకు మాతా! నేను గురుకులములోనికి వచ్చాను,
సంతాపభరిత అబలలను కూడా చూశాను
అధర్మమును దూరము చేసి సత్య ధర్మమును స్థాపన చేయుటకు
గీతా జ్ఞాన వర్షమును రాత్రింబవళ్లు కురిపిస్తాను.

# ఈశ్వరీయ జ్ఞానము ద్వారా సమాజ సంస్కరణ

ఆ దినాలలో సింధు ప్రాంతములో, ఎవరైనా దగ్గరి బంధువులు మరణిస్తే మాతలు మట్టితో పులిమిన చిరిగిపోయిన మైల వస్త్రములు ధరించుట ఆచారముగా ఉండేది. వారు బంధుమిత్రులతో కలసి ఒకచోట చేరి ఏడుస్తూ ఉండేవారు. నా లౌకిక తల్లి కూడా అలా ఏడుస్తూ ఉండినది. అయితే బాబా జ్ఞానము విన్నందున ఆమె మనసు పై ఎంతగా గాఢమైన ప్రభావము పడిందంటే - లోక మర్యాదలను, ఆసురీ మర్యాదలను, కుసంప్రదాయములను త్రెంచుకొని మైల వస్త్రములను ధరించుట మాని ఆత్మిక సుఖములో ఉండసాగింది.

ఓంమండలికి వచ్చు అనేకమంది మాతల జీవితాలలో ఇటువంటి అనేక సంస్కరణలు జరిగాయి. ఆ దినాలలో సింధీ ప్రాంతములో చాలా కుటుంబాలలోని కోడళ్ల, కుమార్తెల పై పాశ్చాత్య సభ్యతా ప్రభావము పడినందున రకరకాలుగా ఫ్యాషన్లు అనుసరించేవారు. కొందరు స్త్రీలు మోయలేని నగలు ధరించేవారు, మరికొందరు జిహ్వాచాపల్యమునకు వశీభూతులై రుచులు మరిగి ఉండినారు. ధనవంతుల ఇండ్లలో నౌకర్లు వంట చేసేవారు. ఇతర అన్ని పనులకు కూడా నౌకర్లుండేవారు. అయితే ఇప్పుడు ఓంమండలికి వచ్చే కన్యలు, మాతలు ఫ్యాషన్‌గా ఉండుట. స్వయంను సువర్ణ ఆభరణాలతో అలంకరించుకొనుట వదిలేసి, ఇంటిలో పనిపాటలు తామే చేసుకోసాగారు. ఇప్పుడు వారి జీవితాలలో సహజముగా సాధారణత (సింప్లిసిటి/ Simplicity) వచ్చేసింది. ఆహారపానీయాల పై కూడా వారికి కంట్రోలు (అదుపు/ Control) వచ్చేసింది. ఎందుకనగా ఓంమండలిలో వారికి కర్మేంద్రియాలను వశపరచుకొను శిక్షణ లభించేది. ఈ సత్సంగమునకు వచ్చు మాతల మనసు ఇప్పుడు వరకట్నపు ఆచారము నుండి, కృత్రిమ శృంగారముల నుండి

తొలగిపోయింది. కనుక వారి జీవితాలలో ఈ సంస్కరణలను చూసి సింధ్‌లో విశేషముగా హైదరాబాదులో మనుష్యుల మనసులో ఓంమండలి పట్ల ఒక గౌరవ భావము ఏర్పడింది. ఎందుకనగా కొన్ని శతాబ్ధముల నుండి కొనసాగుతూ వచ్చిన దురాచారములు, కుసాంప్రదాయములను ఎవ్వరూ అలా ఇంతవరకు అడ్డుకోలేకపోయారు. కాని ఇప్పుడు మాతలను వాటి నుండి ఓంమండలి, ఓంబాబా ముక్తులుగా చేశారు. ఓంమండలి గురించి ఈ ఖ్యాతి విని అనేక కుటుంబముల వారు తమ కోడళ్లను, కూతుర్లను, మాతలను, కన్యలను సత్సంగమునకు పంపసాగారు.

## ఓం రాధ శుభాగమనము

ఈ విధముగా హైదరాబాదు ప్రజలు, ఈ జ్ఞానము ద్వారా లాభం తీసుకుంటూ ఉండిన సుందర సత్సంగములో వచ్చు మాతలు, సోదరీలలో ఒక విశిష్ట కన్య కూడా ఉండేది. ఆమె పేరు రాధ. తరువాత ఆమె ఓం రాధ పేరుతో ప్రసిద్ధమైనది. ఆమె తన లౌకిక తల్లితో సత్సంగానికి, బాబాను కలుసుకొనుటకు





వచ్చినది. ఆమె తన శోభ ద్వారా, గుణాల ద్వారా దేవత వలె కనిపించేది. ఆమె ఏదో దివ్యలోకము నుండి, ఈ భూమి పైకి దిగి వచ్చి మానవ రూపమును ధరించిన దేవకన్య అనిపించేది. ఆమె చాలా శిష్టాచారముల గల, ప్రతిభాశాలి, చమత్కార బుద్ధిగలది. ఆమె తమ కాలేజీలో సదా ప్రథమ స్థానమును పొందుకునేది. ఆమె వీణావాదనలో కూడా సిద్ధహస్తురాలు. అంతేకాక ఆమెలోని గానకళలో కూడా అతీతముగా ఉండేది. ఆమె గొంతులో ఒక సాటిలేని దివ్యత ఉండేది. ఎప్పుడైతే ఆమె బాబా ముఖకమలము నుండి సత్యమైన గీతాజ్ఞానమును వినిందో అప్పుడు ఆమె చిత్తము చాలా ఆనందమును అనుభవించింది. ఆ ఆనందమునకు పోల్చినప్పుడు ఆమెకు ఈ సంసారిక సుఖములు తుచ్ఛముగా తోచాయి. వెంటనే ఆమె తన జీవన పర్యాంతము బ్రహ్మచర్యవ్రతమును పాలించాలని, స్వయమును సంపూర్ణముగా జ్ఞానామృతము త్రాగి, త్రాపించే శ్రేష్ఠకార్యములో లగ్నము చేయాలనే నిర్ణయము తీసుకునింది. ఈ జ్ఞానము సర్వోత్తమమైనదని ఆమె మనస్సులో నిశ్చయము చేసుకుని దాదాగారిని కలుసుకున్నప్పుడు వారు ఒక సాటిలేని వ్యక్తి అని ఆమెకు అనుభవమైనది. వారి మస్తకము నుండి ఒక మణి వలె ప్రకాశిస్తూ వారి కనులలో ఒక అలౌకిక మత్తు (మస్తి) కనిపించింది. వారి ఓం ధ్వనిలో ఒక సాటిలేని ఆకర్షణ ఉండేది. అది విన్నవారు దేహభావమును మరచి స్వరూపములో స్థితమైపోయేవారు. ఈ విధమైన దివ్యానుభూతిని పొందిన వెంటనే రాధగారు సింధీభాషలో తమ అనుభవమును ఒక పాటగా తయారుచేసింది. అందులో కొన్ని పంక్తులు (చరణాలు) ఈ క్రింద వ్రాయబడినవి.

**'ఓం మండలి మూవణ్జీ హూతే మూ ఛా డిఠో'**

**సఖ్యూ మూ వణ్జీ ఛా డిఠో**

**ఓం సందే శుద్ధ్ మంత్రజు, తీర్ సందో ఆలాప్ ఆహే**

**బుధందే మన్‌శీతల్ థ్యో, ఫా టో మీం జోగమ్‌జు చిల్డో**

**సఖ్యూ మూ వణ్జీ ఛా డిఠో**

దీని భావార్థము – **ఓ సఖియలారా! నేను మీకు ఏమని చెప్పను, ఎలా చెప్పను**

**ఓం మండలికి వెళ్ళి నేను ఏమి చూసానో ఎలా చెప్పను**

**సఖియలారా ఆ సుఖమును నేను ఏమని వర్ణించను ? అచ్చట చేయబడుచున్న ఓంకార ఆలాపము,**

**ఒక బాణము వలె నా మనస్సులో నాటుకుని పోయింది. దాని వలన**

**నా మనస్సు శీతలమైపోయింది. నా దు:ఖ చిట్టాలన్ని (ఖాతాలన్ని) సమాప్తమైపోయాయి.**

ఈ ప్రకారము ఆమె తన అనుభవమును పాటగా తయారుచేసి అనుభవ స్థితమై మధుర స్వరములో పాడింది. అవి విని అందరూ సంతోషపు ఊయలలో ఊగసాగారు. ఓం రాధ సత్సంగమునకు రాకముందు దాదాగారి లౌకిక పత్ని అయిన యశోదకు ఒక సాక్షాత్కారము జరిగింది. అందులో రాధయే భవిష్యత్తులో శ్రీలక్ష్మిగా అవుతుందని, ఆమెకు రాజ్యభాగ్యమును ఇచ్చుచున్నట్లు యశోదకు సాక్షాత్కారము అయినది. కాని దీని అర్థము ఆమెకు స్ఫురించలేదు.

రాధ ఎప్పుడైతే ఈశ్వరీయ సత్సంగమునకు వచ్చుట ప్రారంభించినదో అప్పుడు దాదా యశోదకు తెలిపించారు - ఈ విశ్వ డ్రామాలో రాధకు చాలా ఉన్నతమైన పాత్ర ఉంది. ఈశ్వరీయ జ్ఞానము, దివ్య గుణాల ధారణ, సహజ రాజయోగ అభ్యాసము చేయుట ద్వారా ఫలస్వరూపముగా వచ్చు సత్యయుగ సృష్టిలో ఆమె శ్రీలక్ష్మి పదవిని పొందుకుంటుంది. ఆ విధముగానే జరిగింది. ఆమె బాబా ద్వారా వినిన జ్ఞానమును ధారణ చేసి ఎంత బాగా తెలిపేదంటే అందరికీ చాలా సంతోషము కలిగేది. కొద్ది సమయములోనే అందరి మనసులలో ఈ మాటలు వినిపించేవి.

**‘ యోగిన్ ప్యారీ ఋషి కుమారి జ్ఞాన బన్సీ బజాయ్**
**ఓంరాధే విదేహ - ముక్త్ బనాయ్**
**సరస్వతి ప్యారీ బ్రహ్మాకుమారి, గీతాకి మురళి బజాయ్**
**మహ్‌తారీ ఓం కే అర్థ్ టీకాయ్**
**మోహ్‌మమత్ కీ ఫాసీ సె అబ్ జియా మేరా ఘబరాయ్**
**పాంచ్ వికార్‌కీ ఆగ్ లగీ హై శ్వాస వృథాజాయ్**
**మాతా గంగా - జల బరసాయే**
**అంబా ప్యారీ, జ్ఞాన భండారీ, జ్ఞానామృత్ - పిలాయ్.**
**బ్రహ్మాకుమారి సరస్వతి మాత విదేహ-ముక్త్ బనాయ్.**

దీని భావార్థము - **యోగిని ప్రియమైన ఋషికుమారి, మురళి మ్రోగించి**
**ఓంరాధ, విదేహిగా, దేహ ముక్తము గావించింది.**
**ప్రియమైన బ్రహ్మాకుమారి సరస్వతి గీతా మురళిని మ్రోగించి**
**ఆ తల్లి ఓం అర్థమును కూర్చొబెట్టింది.**
**మోహమమతల త్రాడు నుండి ఇప్పుడు నా మనసు భయపడకుండా**
**పంచ వికారముల ద్వారా తగుల్కొన్న అగ్ని శ్వాస వృధా పోకుండా**
**మాత గంగా జలమును వర్షించి**
**ప్రియమైన అంబ, సరస్వతి మాత దేహ ముక్తము గావించింది.**



ఎప్పుడు కూడా ఈ నృత్య విధానము నేర్చుకోని వారు ఈ అలౌకిక రీతిలో ఎలా చేయగలుగుతున్నారు? ఏమైనా కాని ఈ సమయములో వీరు ఈ ప్రాపంచిక స్థితిలో లేరు, దివ్యనేత్రము ద్వారా శ్రీకృష్ణుని చూస్తూ దేవలోకపు నృత్యము చూస్తూ, అదే తన్మయావస్థలో రాస్ చేస్తున్నారు. వారు చూపించే ముద్రలు, ప్రకటించు హావభావాలు, సాంసారిక స్థితిలో వెయ్యిసార్లు ప్రార్థించినా, విన్నవించుకున్నా చేసేవారు కాదు. వారి ముఖములో శాంతి, ప్రభు-ప్రేమ, సాత్వికముల రూపురేఖల పై నా దృష్టి పడినంతనే, వీరు తప్పక ప్రభుమిలన సుఖమును దోచుకొని కృత కృతులవుతున్నారని నా మనసు చెప్పసాగింది.

వారిలో కొంతమంది ధ్యానావస్థ నుండి క్రిందికి దిగుతూనే నేను వారి అనుభవమును వినాలనే కోరికను తెలియజేశాను. వారిలో ఒకరిని అభ్యర్థించాను. ఆమె అప్పటికింకా ఆ మస్తీలోనే ఆ సుఖమునాస్వాదన చేస్తూ



మాట్లాడు స్థితికి కూడా వచ్చుటకిష్టపడలేదు. ఆమె చాలా మెల్లగా శబ్ధములో “ రేపు చెప్తాను” అని మాత్రము చెప్పింది. నాకు ఆమె అనుభవము వినాలనే ఇష్టముండినది. కనుక నేను పోయేటప్పుడు బాబాతో “ రేపు కారు పంపండి. నేను వస్తాను ” అని చెప్పాను. అందుకు బాబా - “ సరే బిడ్డా రేపు చూస్తాము ” అని అన్నారు. నాకా జవాబు నచ్చలేదు. కనుక నేను - ఈ దినము మీరెందుకిలా అంటున్నారు అని అడిగాను. అందుకు బాబా - “ బిడ్డా ! నీ విచారమంతా రేపు కారు పంపమనే కదా, కాని రేపేమవుతుందో చూస్తాము” అని అన్నారు. నేను చాలా గారాబముగా పెరిగాను. ఎప్పుడు కూడా నేను బాబా నోటి నుండి ఇటువంటి జవాబు వినలేదు. అజ్ఞాన నషాలో నాకు చాలా కోపమొచ్చింది. నన్ను అవమానించినట్లనిపించింది. ఇంతకుమునుపు నేను బాబాను ఆకాశములో నక్షత్రాలను కోరినా తిరస్కరించకుండుటే కాక వాటిని కూడా తెచ్చి ఇచ్చేవారు. ఈ దినము నేను కేవలము కారు పంపమని అడిగినందుకు బాబా ఇటువంటి జవాబునిచ్చారు! నేను కారులో కూర్చుని అత్తగారింటికి పోతూ ఉండినాను. బాబా కూడా నా జతలో ఉండినారు. నన్ను అత్తవారింటి వద్ద దింపటానికి నా జతలో వచ్చారు. దిగేటప్పుడు నేను అదే క్రోధ స్వరములో బాబా నాకు కారు పంపవద్దు “ నేను రేపు రాను ” అప్పుడు బాబా చిరునవ్వుతో చెప్పిన మాటలు నాకింకా గుర్తున్నాయి. “ బిడ్డా ! రేపు ఏమవుతుందో నీవు తెలుసుకోగలవా” అందుకు నేను “ రేపు ఏమవుతుంది? రేపే చూసుకుందాములే ” అని చెప్పాను.

## లౌకికసంబంధీకులపైకూడా జ్ఞాన-రంగు(ప్రభావము)

ఈశ్వరీయ జ్ఞానము ద్వారా ఇతరులు కూడా ఎలా లాభాన్వితులగుచున్నారో, అలా దాదా తమ లౌకిక సంబంధీకులకు కూడా జ్ఞాన రంగులో అనురక్తులుగా చేయుటకు ప్రయత్నించారు. ఎందుకనగా దాదాకు “ దానము ఇంటి నుండి ప్రారంభమవ్వాలి ” (చారిటి బిగిన్స్ అట్ హోమ్) అను సూక్తిపై విశ్వాసముండేది. దాదాగారి ధర్మపత్ని , కోడలు మొదటి నుండే ధర్మపారాయణులు, అంతేకాక భక్తి భావముతో సంపన్నముగా ఉండినారు. ఇప్పుడు వారిరువురు ఈశ్వరీయ జ్ఞానము ద్వారా స్వయంను ఆత్మనిష్ఠులుగా చేసుకొను పురుషార్థములో తత్పరులయ్యారు. కనుక ఇప్పుడు ముఖ్యముగా తమ పెద్ద కుమార్తె వైపుకు వెళ్లండి. ఈశ్వరీయ జ్ఞానము ప్రాప్తి చేసుకొనుటకు ముందే దాదాగారు ఆ పెద్ద కూతురి వివాహము సింధ్‌లో ఒక చాలా ప్రసిద్ధి చెందిన ధనాఢ్య ముఖియా కుటుంబములోని వ్యక్తితో జరిపించారు. ఇప్పుడు జ్ఞానము ప్రాప్తించిన తర్వాత దివ్య సాక్షాత్కారములైన పిదప దాదాకు సదా ఈ ఆలోచన వస్తూ ఉండినది - అజ్ఞాన కాలములోనే నా పుత్రికను కామవాసనల సంబంధము (వివాహము)లోకి ఇచ్చేశాను. అనగా ఈ జీవితములోనే నేనే ఆమె పతనానికి నిమిత్తమయ్యాను. కనుక ఇప్పుడామెను కూడా పవిత్రతా మార్గములోనికి తీసుకొని వచ్చే కర్తవ్యము కూడా నాదే. చివరికి దాదాగారి ఈ శుభ సంకల్పము నెరవేరింది అని ఎలా అనేది దాదాగారి కలకత్తా సేవాకేంద్రముల ఇన్‌ఛార్జి జ్యేష్ఠ పుత్రిక నిర్మలశాంత ఈ క్రింది విధముగా వ్రాశారు -

“ ఈశ్వరీయ జ్ఞాన ప్రాప్తికి ముందే బాబా లేక పితాశ్రీగారి జీవితము నిజముగా రాజరీవితో, భక్తి భరితమై ఉండేది. కనుక బాబా నా వివాహము చాలా అట్టహాసముగా (ధూమ్ ధామ్) ముఖియాల (నాయకుల) కుటుంబములో చేశారు. నాకు భక్తి, పూజల పట్ల విశేష ఆకర్షణ ఏదియు అనుభవమయ్యేది కాదు . నేను కన్యగా ఉండి బాబా వద్ద ఉండినప్పుడు కూడా నా జీవితములో చాలా సంతోషముగా ఉండేది. బాబా ఎప్పుడు కూడా ఏ వస్తువూ నాకు లోటు చేయలేదు, నన్ను చాలా గారాబముగా పెంచారు. కాని పితాశ్రీలో పరమపిత పరమాత్మ ప్రవేశించిన తర్వాత బాబాకు మా పై మునుపటి వలె అనుబంధము శ్రద్ధ లేవని గమనించాను. ఇప్పుడు నా తండ్రి ఒక అలౌకిక మస్తీ(మత్తు)లో మస్త్‌గా ఉంటున్నారని, మా కొరకు అనురక్తి లేని(విరక్తి) ఒక సాధువు వలె అయ్యారనిపించేది. ఇప్పుడు నా లౌకిక తల్లిదండ్రులను కలుసుకొనుటకు ఎప్పుడు వెళ్లినను వారిరువురు నాకు జ్ఞానమే వినిపించేవారు. వారి మనసులో నా

కొరకు కళ్యాణ భావన ఉండేది. నేను కూడా ఈశ్వరీయ మార్గములో నడవాలని, ఈమెందుకు ఈశ్వరీయ ఆనందము నుండి వంచితమవ్వాలి? అని వారు ఆలోచించేవారు. చివరికి ఒక దినము వారి శుభభావన జయించింది.

ఆ దినము ఏదో ఒక పండుగ దినము. బాబా నన్ను భోజనము చేయుటకు తన ఇంటికి పిలిచారు. నేను అక్కడికి వెళ్లినప్పుడు అక్కడ కొంతమంది మాతలు, కన్యలు మొదలైనవారు జ్ఞానము వింటూ ఉండినారు. అందులో కొంతమంది ధ్యానావస్థలో రాస్ చేస్తూ ఉండినారు. ఆ రాస్ నాకు మొదట నచ్చలేదు. కాని ఏ స్త్రీలైతే రాస్ చేస్తూ ఉండినారో వారందరూ నాకు పరిచయస్థులే. రాస్ చేసే మాతలను, వారి అద్భుత రాస్(నృత్యము)ను చూసి నా మనసులో ఇప్పుడు వీరి చేసే ఈ దివ్య రాస్ ఈ కళలో విశేష పాటవము గలవారు కూడా బహుశా చేయలేరేమో అను సంకల్పము కలిగింది. అలాంటప్పుడు ఈ మాతలు ఎప్పుడు కూడా ఈ నృత్య విధానము నేర్చుకోని వారు ఈ అలౌకిక రీతిలో ఎలా చేయగలుగుతున్నారు? ఏమైనా కాని ఈ సమయములో వీరు ఈ ప్రాపంచిక స్థితిలో లేరు, దివ్యనేత్రము ద్వారా శ్రీకృష్ణుని చూస్తూ దేవలోకపు నృత్యము చూస్తూ, అదే తన్మయావస్థలో రాస్ చేస్తున్నారు. వారు చూపించే ముద్రలు, ప్రకటించు హావభావాలు, సాంసారిక స్థితిలో వెయ్యిసార్లు ప్రార్థించినా, విన్నవించుకున్నా చేసేవారు కాదు. వారి ముఖములో శాంతి, ప్రభు-ప్రేమ, సాత్వికముల రూపురేఖల పై నా దృష్టి పడినంతనే, వీరు తప్పక ప్రభుమిలన సుఖమును దోచుకొని కృత కృతులవుతున్నారని నా మనసు చెప్పసాగింది.

వారిలో కొంతమంది ధ్యానావస్థ నుండి క్రిందికి దిగుతూనే నేను వారి అనుభవమును వినాలనే కోరికను తెలియజేశాను. వారిలో ఒకరిని అభ్యర్థించాను. ఆమె అప్పటికింకా ఆ మస్తీలోనే ఆ సుఖమునాస్వాదన చేస్తూ మాట్లాడు స్థితికి కూడా వచ్చుటకిష్టపడలేదు. ఆమె చాలా మెల్లగా శబ్దములో " రేపు చెప్తాను" అని మాత్రము చెప్పింది. నాకు ఆమె అనుభవము వినాలనే ఇష్టముండినది. కనుక నేను పోయేటప్పుడు బాబాతో " రేపు కారు పంపండి. నేను వస్తాను " అని చెప్పాను. అందుకు బాబా - " సరే బిడ్డా రేపు చూస్తాము " అని అన్నారు. నాకా జవాబు నచ్చలేదు. కనుక నేను - ఈ దినము మీరెందుకిలా అంటున్నారు అని అడిగాను. అందుకు బాబా - " బిడ్డా ! నీ విచారమంతా రేపు కారు పంపమనే కదా, కాని రేపేమవుతుందో చూస్తాము" అని అన్నారు. నేను చాలా గారాబముగా పెరిగాను. ఎప్పుడు కూడా నేను బాబా నోటి నుండి ఇటువంటి జవాబు వినలేదు. అజ్ఞాన నషాలో నాకు చాలా కోపమొచ్చింది. నన్ను అవమానించినట్లనిపించింది. ఇంతకుమునుపు నేను బాబాను ఆకాశములో నక్షత్రాలను కోరినా తిరస్కరించకుండుటే కాక వాటిని కూడా తెచ్చి ఇచ్చేవారు. ఈ దినము నేను కేవలము కారు పంపమని అడిగినందుకు బాబా ఇటువంటి జవాబునిచ్చారు!

నేను కారులో కూర్చుని అత్తగారింటికి పోతూ ఉండినాను. బాబా కూడా నా జతలో ఉండినారు. నన్ను అత్తవారింటి వద్ద దింపటానికి నా జతలో వచ్చారు. దిగేటప్పుడు నేను అదే క్రోధ స్వరములో బాబా నాకు కారు పంపవద్దు " నేను రేపు రాను " అప్పుడు బాబా చిరునవ్వుతో చెప్పిన మాటలు నాకింకా గుర్తున్నాయి. " బిడ్డా ! రేపు ఏమవుతుందో నీవు తెలుసుకోగలవా" అందుకు నేను " రేపు ఏమవుతుంది? రేపే చూసుకుందాములే " అని చెప్పాను.

## లౌకిక సంబంధీకుల పై కూడా జ్ఞానరంగు (ప్రభావము )

రాత్రి అత్తవారింటికి చేరుకున్న నేను బాగా నిద్రపోయాను. రాత్రి రెండు-రెండున్నర గంటల సమయములో అకస్మాత్తుగా ఒక తేజోవంతమైన ప్రకాశమున్నది మరియు నా ప్రక్కనే బాబా నిలబడి ఉండుట చూశాను. నాకు మెలుకువ వచ్చింది. రాత్రి నేను బాబాతో మాట్లాడి వచ్చినందున బహుశా నా మనస్సుకలా అనిపించిందని అనుకున్నాను. కాని కొంత సమయము తర్వాత మరలా నాకు అలాగే సాక్షాత్కారము అయింది. నాకేమియు అర్థము కాలేదు. మరలా నిదురించాను, మూడవసారి మరలా నా ముందు బాబా నిలబడి ఉండుట చూశాను వారితో పాటు శ్రీకృష్ణుడు కూడా నిలబడి ఉన్నారు. బాబా చాలా ఆకర్షణమయమైన రూపముతో మధుర స్వరముతో - "బిడ్డా! మేలుకో, నీవు విశ్వకళ్యాణ కార్యము చెయ్యాలి" అని పలికారు. అంతే ఈ మహావాక్యము ఒక దివ్యబాణము వలె నా మనస్సులో బాగా నాటుకొనిపోయింది. నేను వెంటనే బాబా వేలు పట్టుకున్నాను. ఆ క్షణములో నాకు నా జీవితములో చాలా గొప్ప పరివర్తన అనుభవము అయింది. అనుకోకుండా నా నోటి నుండి - "బాబా మీలో నిజముగా భగవంతుడు ఉన్నారు. నేను మిమ్ములను తెలుసుకోలేకపోయాను. ఇప్పటి నుండి మీరెలా చెప్తారో నేను

అలాగే చేస్తాను" అను మాటలు వెలువడ్డాయి.

తెల్లవారుతూనే ఈ దివ్య దృశ్యము పదే పదే నా ముందు కనిపించసాగింది. ఈ ఈశ్వరీయ ఆకర్షణ వలన ఎప్పుడెప్పుడు వెళ్ళి బాబాను కలుస్తామా అని నా మనస్సు లాగసాగింది. నేను త్వర త్వరగా తయారుకాసాగాను. కాని నాకు కలిగిన శారీరిక కష్టము వలన వెళ్లాలనుకున్నా వెళ్లలేక పోయాను. అప్పుడు నాకు బాబాగారి ఈ శబ్దాలు గుర్తొచ్చాయి - "బిడ్డా రేపు ఏమి జరుగుతుందో చూస్తాము" ఈ మాటలు నా చెవులలో మారుమ్రోగసాగాయి. అప్పుడు నేనిలా ఆలోచించాను - బాబాగారి సాధారణ రూపమును చూచి వారిని సరిగా గుర్తించలేదు. వారి ద్వారా ఏ శక్తి అయితే ఈ కార్యమును చేయిస్తున్నాదో ఆ శక్తిని నేను తెలుసుకోలేకపోయాను. ఏది ఏమైనా ఆ సాయంకాలము బాబానే స్వయంగా నా వద్దకు వచ్చారు. అంతే వారిని చూస్తూనే నా కనుల నుండి ప్రేమభాష్పాలు, గుర్తించినందున కలుగు పశ్చాత్తాప కన్నీరు ప్రవహించసాగాయి. వారి ఒడిలో వాలిపోయి - "బాబా నేను మిమ్ములను గుర్తించలేదు. ఇప్పుడు మీరు ఏమి చెప్తే అదే చేస్తాను". అని అన్నాను. అంతే ఆ దినము నుండి నా జీవితము ఒక నూతన మలుపు తిరిగింది.

## కాశ్మీరులో దాదా

ఈ విధముగా అనేకమంది జీవితాలలో పరివర్తన తెచ్చిన తర్వాత దాదా ఏకాంతము కొరకు కాశ్మీరుకు వెళ్లారు. (1936లో) లౌకిక కుటుంబ సభ్యులను కూడా తనతో తీసుకెళ్లారు. బాబా కాశ్మీరులో ఉన్నప్పుడు కొంతమందే వారి మిత్రసంబంధీకులు, ఇతర మాతలు - కన్యలు ఎవరిలో అయితే ఆత్మ జాగృతి కలిగిందో వారు బాబాగారి పాత ఇంటిలోనే కలుస్తూ పరస్పరము జ్ఞానవార్తాలాపము చేస్తూ ఉన్నారు. వారు బాబాతో ఉత్తర ప్రత్యుత్తరములు కూడా జరిపేవారు. వారిలో ధ్యాని, కికని, రుక్మిణి, గోపి, రాధ పేర్లు విశేషంగా లిఖింపదగినవి. బాబా వారికి కాశ్మీరు నుండి పత్రముల (జాబుల) ద్వారా జ్ఞాన అమూల్య ఖజానాను పంపుతూ ఉండినారు. బాబా ఒక్కొక్క దినము ఒక్కొక్క మాత పేరుతో జాబు వ్రాసి పంపేవారు. ఎవరి పేరుతో జాబు వచ్చేదో వారు చాలా సంతోషించేవారు. ఆ జాబును ఇతరులకు కూడా వినిపించి వినిపించి అతీంద్రియ సుఖమును ఇప్పించేవారు. వారు ఆ ఉత్తరములు విశేషముగా తమ కొరకే అని భావించి ఆ ఉత్తరమును ఒక అమూల్య నిధిగా భావించేవారు. అందులో వ్రాయబడిన శిక్షణను తమ జీవితములో ధారణ చేయుటకు శక్తి కొలది ప్రయత్నించేవారు. ఆ సమయములో ఆ "వాణీ"ని లేక జ్ఞానపత్రమును సత్సంగములోని ప్రతి సోదరి తమ నోటు పుస్తకములో వ్రాసుకునే వారు. వాటిని చదువుకుని ఆనందానుభూతిని పొందుతూ ఉండేవారు. ఆ సమయములో గోపికల వంటి సుఖము వారందరి జీవితాలలో ప్రాప్తమయ్యేది. ఒకసారి జ్ఞానమురళిని గుర్తు చేసుకుంటూ మరోసారి ప్రేమభాష్పాలు రాలుస్తూ రకరకాలుగా సాటిలేని అనుభవములు కాసాగాయి. ఇటువంటి స్థితిలో వారికి సాంసారిక పదార్థముల ద్వారా కలుగు సుఖము తుచ్ఛముగా (నీచము) అనుభవము కాసాగింది. వారికి నూతన జీవితము ప్రారంభమయింది. వారు సాటిలేని మత్తు (మస్తీ)లో ఊగుచున్నట్లు అందరికీ అనుభవమయ్యేది.

## కాశ్మీరులో జ్ఞానమథనము

కాశ్మీరులో దాదా ఏకాంతములో ఈశ్వరీయ చింతనలో లీనమై ఉండేవారు. వారు కొంత సమయము జ్ఞానయుక్త పత్రములు వ్రాయుటలో గడిపేవారు. మరి కొంత సమయము అక్కడ తమ జతలో ఉన్న సంబంధీకులకు ఈశ్వరీయ జ్ఞానమిచ్చేవారు. దీని వలన వారి ధారణ కూడా ఇప్పుడు అధికముగా ఉన్నతమవుతూ ఉండినది. అక్కడ జ్ఞానము వలన కలిగిన లాభముల విషయమై బ్రహ్మకుమారీ నిర్మలశాంత (దాదాగారి లౌకిక పుత్రిక)గారు ఇలా వ్రాస్తున్నారు.

నేను బాబా జతలో కాశ్మీరుకు వెళ్ళాను అక్కడ కూడా బాబా మాకు జ్ఞానము వినిపించేవారు. అది విని నేను ఒక నిర్ణయము తీసుకున్నాను - "ఇప్పుడు నేను ప్రభువుకు సత్యమైన గోపికగా కావాలి. జీవితమును పవిత్రముగా ఉంచుకొని విశ్వకళ్యాణ కార్యము చేయాలి". దినదినానికి నాలో జ్ఞానమస్తి వృద్ధి చెందుతూ ఉండినది. ఇప్పుడు నా బుద్ధిలో కేవలము జ్ఞానమే నిండి ఉన్నది. ఒక దినము జరిగిన విషయము - " నేను ఇంటి నుండి బయటకు పోతూ ఉండినాను అప్పుడు కాశ్మీరుకు వచ్చిన లిఖూమల్ అను మాకు పరిచయమున్న ఒక వ్యక్తి నన్ను ఒక

కొండ దారి కొరకు నన్ను అడిగినారు. జ్ఞాన నశాలో ఉన్న నేను అతనితో మీరు పర్వతమునకు దారి అడుగుచున్నారా లేక పరంధామమునకా ? అని అన్నాను. నా నుండి ఇటువంటి మాటలు విన్న ఆ వ్యక్తి చాలా ఆశ్చర్యపడి ఆ దినము నుండి అతడు కూడా మా వద్దకు జ్ఞానము వినుటకు రాసాగాడు.

ఆ దినాలలోనే నేను బాబాతో అమరనాథకు కూడా వెళ్లాను. మేము గుర్రాలపై వెళ్తూ ఉండినాము. మేము దారిలో ఉండగానే ఒక పెద్ద తుఫాను వచ్చినది. చాలా మంది యాత్ర చాలించి వెనుకకు మళ్లారు. కాని బాబా ఆగలేదు గమ్యానికి చేరుకోవాలని అన్నారు. బాబా ప్రతిజ్ఞ సదా దృఢమవుతూ ఉండుట గమనించాను. వారు చాలా సాహసులు. మార్గములో వచ్చు కష్టములకు వారెప్పుడు భయపడేవారు కాదు. చివరికి మేము అక్కడికి చేరుకున్నాము. ఆ దినము బాబా చాలా సాధారణ వేషములో, దుస్తులలో ఉన్నప్పటికీ అచ్చటి పూజారులు బాబాను చూసి ఎవరో రాజా వచ్చారని భావించారు. ఈ మంచు శివ లింగము ఎలా తయారవుతుంది? అని బాబా వారిని అడిగినారు. మొదట వారు ఈ రహస్యాన్ని తెలపకుండా విని విననట్లుండినారు. కాని వారు దాదాను ఒక రాజుగా భావించి చివరికి రహస్యమంతా తెలిపేశారు.

## హైదరాబాదులో సత్సంగములో దినదినాభివృద్ధి

దాదాగారు లేనప్పుడు వారి ఇంటిలోనే దానంతకదే సత్సంగము స్థాపనయింది. వారి మిత్ర సంబంధీకులు అచ్చటికి వచ్చు ఇతర స్త్రీ - పురుషులు ఈ జ్ఞానము వలన ఎంత ప్రభావితులయ్యారంటే - వారి ద్వారా ఇంటింటికి సత్సంగ మహిమ చేరిపోయినది. ఈ సత్సంగములోనికి ఎవరు వచ్చినా, వారి జీవితములో విశేష పరివర్తన వచ్చుట ప్రజలు గమనించారు. వారు అశుద్ధ ఆహారపానీయాలను వదిలేసేవారు. వారిలో ఇతర మురికి అలవాట్లు తొలగిపోయేవి. ఏ మాతలైతే ఇంటిలో కొట్లాడేవారో వారే శాంతిపూర్వకముగా వ్యవహరించేవారు. అంతేకాక ఇక్కడ సులభముగా సాక్షాత్కారాలు కూడా అవుతాయని ప్రజలు వింటూ వచ్చారు. కనుక ప్రజలు ఈ సత్సంగము వైపు ఆకర్షితులయ్యారు. అందువలన సత్సంగమునకు వచ్చువారి సంఖ్య దినదినానికి వృద్ధి చెందసాగింది. ఇప్పుడు సుమారు 300 మంది మాతలు-కన్యలు- సోదరులు ప్రతి దినము రాసాగారు. దాదా కాశ్మీరు నుండి జ్ఞానయుక్త పాటలు తయారుచేసి పంపేవారు. మొదట ఆ పాటలు అందరూ కలిసి పాడేవారు. తర్వాత ఏ మాత పేరుతో జ్ఞాన పత్రము వచ్చి ఉండేదో, ఆ మాత ఆ పాటలో ఇమిడి ఉన్న జ్ఞానమును బుద్ధిలో ధారణ చేసుకొని ఆత్మ స్వరూపములో స్థితమై ఆ జ్ఞాన ఆధారముతో అతిసుందరముగా ఉపన్యసించేది. ఇది విన్న వారందరూ జ్ఞాన సంబంధమైన ఇతర ఉన్నతమైన విషయాలు మాట్లాడే శక్తి ఈమెలో ఎక్కడ నుండి వచ్చింది! తప్పక ఏదో ఈశ్వరీయ శక్తి ఇటువంటి అబలలైన స్త్రీలకు జ్ఞాన బలమునిచ్చి ఇంత యోగ్యులుగా తయారుచేసింది.

ప్రారంభము నుండే జ్ఞాన కలశమును కన్యలు-మాతల తల పై ఉంచినందున వారిలో ఒక అలౌకిక శక్తి రాసాగింది. నిన్నటి వరకు జీవితములో అసంతుష్టము(అసంతృప్తి)గా ఉండినవారు, మాట్లాడుటకు తటపటాయించేవారు నేడు వారు నిస్సంకోచముగా జ్ఞానగర్జన చేయుచున్నారు. 12 - 14 సంవత్సరముల వయస్సు గల చిన్న - చిన్న కుమారీలు కూడా వికారములను జయించే విషయము పై లేక మనసును, కర్మేంద్రియాలను వశపరచుకునే విషయము పై ఎంతో సుందరముగా ప్రసంగించేవారు. ఆ సత్సంగములోని విశేషత ఏమనగా, అచ్చటికి వెళ్లి అశరీరి స్థితిలో స్థితమై జ్ఞానము విన్న స్త్రీ - పురుషులందరూ శాంతిధామమును లేక వైకుంఠమును అనుభవము చేసేవారు.

దాదా (అప్పుడు ఓం బాబా అని పిలిచేవారు ) కాశ్మీరు నుండి హైదరాబాదుకు తిరిగి వచ్చినప్పుడు సత్సంగములో వచ్చువారి సంఖ్య బాగా వృద్ధి చెంది ఉండుట బాబా గమనించారు. కన్యలు, మాతలు, పురుషులు అనేకమంది ఉల్లాస - ఉత్సాహములతో జ్ఞానామృతమును గ్రోలి తమ జీవితాలను పవిత్రముగా సుఖ-శాంతిమయము గావించుకుంటూ ఉండినారు. చాలా మంది దాదాను చూస్తూ-చూస్తూ దివ్య సాక్షాత్కారములు చేసుకునేవారు. చాలామందికి వారు ఇంటిలో కూర్చుని ఉండగానే దాదా సాక్షాత్కరించేవారు, ఆ స్థితిలో అవ్యక్తమూర్తి అయిన ప్రభువు వారితో " నేను ఫలానా స్థానములో వచ్చి ఈశ్వరీయ జ్ఞానమిస్తున్నాను, మీరు అచ్చటికి నా వద్దకు రండి " అని చెప్పేవారు. ఈ సాక్షాత్కారము జరగకముందు వారికి దాదాతో గాని, ఓంమండలితో గాని ఏలాంటి

పరిచయముండేది కాదు. ఈ సాక్షాత్కారము ఆధారముతో వారు ఓంమండలికి వచ్చేవారు. వారు వస్తూనే దాదాతో - " మీరే మాకు దివ్య సాక్షాత్కారము చేయించి మమ్ములను ఇక్కడకు రప్పించారు" అని చెప్పేవారు. ఈ మాటలు విని దాదా ఆలోచనలో పడిపోయేవారు. ఈ విషయములన్నీ గమనించిన తర్వాత దాదాకు ఒక అంత: ప్రేరణ కలిగింది - " ఇది అవ్యక్త గుప్త రూపములో ఉన్న పరమపిత పరమాత్మ తమ కార్యమును చేయుచున్నారు. వారే స్వయముగా నా(దాదా) ద్వారా, మాతల ద్వారా ఈ కార్యమును చేయిస్తున్నారు. ముమ్ముందు మానవ మాత్రులకు విశేష కళ్యాణము జరిగే కార్యమేదో చేయించాలనుకుంటున్నారు".

ఇంతకు మీకు చెప్పవలసిన సంగతి, మీరు అర్థము చేసుకోవలసిన సంగతేమిటంటే సత్సంగానికి వచ్చే చాలా మంది సోదరీ - సోదరులు దాదాగారు హైదరాబాదులో లేనప్పుడే వచ్చుటకు ప్రారంభించారు. కనుక కాశ్మీరు నుండి హైదరాబాదుకు తిరిగి వచ్చిన బాబాను ఆ సోదరీ - సోదరులందరూ మొదటిసారి చూశారు. ఆహా ! ప్రథమ మిలనము నుండే వారందరూ దాదాగారి అలౌకిక కుమారులుగా - కుమార్తెలుగా అనుభవము చేశారు. బాబా శరీరము భిన్నముగా ఉండుట వారు గమనించారు. పూర్తి తెల్లని తెలుపు వస్త్రములు, మస్తకము జ్ఞానసూర్యుని ప్రకాశము బాగా మెరిసిపోతూ ఉండినది. కనులు తేజోమయముగా ఉండి వాటి నుండి వచ్చు కిరణములు, జ్యోతి నుండి కిరణములు వెలువడినట్లుండినవి. బాబా ఉపస్థితులైనందున చూచేవారి మనస్సు పై శీతలతా ప్రభావము పడుతూ ఉండినది. దాదా మనస్సులో వారి కర్మేంద్రియాలలో అపారమైన శీతలత ఉన్నట్లనిపించేవి. దాదాగారి శరీర నిర్మాణము శ్రీనారాయణుని సాధారణ రూపములో నిలుచుకుని ఉన్నట్లు అనిపించేది. ఇతర పురుషులతో పోల్చినప్పడు వారు నక్షత్రముల మధ్య చంద్రుడున్నట్లనిపించేది.

బాబాగారిని చూస్తూనే లేక వారి అలౌకిక దృష్టి పడిన కొన్ని క్షణాలలోనే చాలా మంది సోదరీ - సోదరులు దివ్యదృష్టిని పొందుకొని శ్రీకృష్ణుని లేక వైకుంఠమును సాక్షాత్కారములో చూసేవారు. ఆ వృద్ధ శరీరములో శ్రీకృష్ణుని చూసి వారిని గట్టిగా ఆకట్టుకునే వారు. చాలా సార్లు బాబా ఆ పిల్లల నుండి విడిపించుకొనుటకు అక్కడ నుండి దూరంగా పోయి దాక్కునేవారు. కాని ఏ సోదరీ - సోదరులైతే దివ్య దృష్టి ద్వారా సాక్షాత్కారము చేసుకుంటూ ఉండినారో వారి చర్మ చక్షువులు మూయబడి ఉన్నప్పటికీ బాబాను దివ్య చక్షువుల ద్వారా వెతికి పట్టుకుని అతీంద్రియ సుఖములో మునిగి . . . . . శ్రీకృష్ణుని అవ్యక్త రూపమును చూస్తూ రాస నృత్యము చేసేవారు. ఆనందమయ స్థితిలో వారు చాలా సార్లు సామూహికముగా పాటలు కూడా పాడినారు.

మమ్ములను జ్ఞాన ఊయలలో ఎవరో ఊపారు,
మమ్ములను ప్రేమ ఊయలలో ఊపారు
వారెవరో నాకు చాలా ప్రియమైన యోగులు,
నేను మీరా సమానమైన ప్రేమ పిపాసిని,
సాక్షాత్కార మత్తులో నేను లోక మర్యాదలు మరచాను,
నేను సాక్షాత్కార మత్తులో లోక మర్యాదలు మరచాను,
జ్ఞాన ఊయలలో ఎవరో నన్ను ఊపారు.

## బాల్యములో కూడా దివ్య సాక్షాత్కారములు

చిన్న ప్రాయములోని బాల బాలికులకు కూడా సాక్షాత్కారములయ్యేవి. ఈ విషయములో బ్రహ్మకుమారి హృదయ మోహినిగారు, ఎవరైతే వర్తమాన సమయములో ఢిల్లీలోని ఈశ్వరీయ విశ్వవిద్యాలయాల, ఢిల్లీ జోన్ ఇన్‌చార్జిగా ఉన్నారో, ఇప్పటికీ కూడా ఎవరికైతే దివ్య సాక్షాత్కారములవుతూ ఉన్నాయో వారు ఇలా వ్రాస్తున్నారు.

ఒక నాడు జరిగిన విషయము. ఓంబాబాను మా లౌకిక మిత్ర సంబంధీకులు తమ ఇంటిలో సత్సంగము చేయుటకు ఆహ్వానించారు. కృపాలుడైన బాబా తమ పిల్లలు పిలిచిన వెంటనే విచ్చేశారు. ప్రతి రోజు సాయంకాలము సత్సంగము జరుగుతూ ఉండేది. అందులో కొన్ని జ్ఞానయుక్తమైన పాటలు, ఓంధ్వని, వ్యాఖ్యానములు జరుగుతూ ఉండినవి. నా లౌకిక తల్లికి ఈశ్వరుని ప్రాప్తి చేసుకోవాలనే కోరిక చాలా తీవ్రముగా ఉండేది. ఆమె ప్రతి దినము

సత్సంగమునకు వెళ్తూ ఉండేది. అప్పుడు నా వయసు సుమారు 9 సంవత్సరాలుంటుంది. ఆడుకొనుటలో, చదువుకొనుటలో లగ్నమై ఉండేదానిని. కనుక ధర్మయుక్తమైన విషయముల వైపు నాకు ధ్యాస లేదు. నేను నా తల్లి వెంట 2, 3 సార్లు సత్సంగమునకు వెళ్లేదానిని. కాని అక్కడ కూడా ఆడుతూ, గెంతుతూ సత్సంగ సమయమును నడిపేదానిని. కాని ఒక రోజు విచిత్రమైన సంఘటన జరిగింది.

నేను సత్సంగములో కూర్చొని ఉండగానే అకస్మాత్తుగా ధ్యానావస్థలోకి వెళ్లిపోయాను. నా చుట్టు ప్రక్కల కూర్చుని ఉన్న మాతలు బహుశా నేను నిద్రపోయానని అనుకున్నారు, కాని నేను చాలా సమయము వరకు ఒకే ఆసనములో కూర్చొని ఉన్న నా పై వారి దృష్టి పడింది. (నేను ధ్యానావస్థ నుండి క్రిందకు వస్తూనే వారు నాకు ఈ విషయాలు తెలిపారు) నేను ఈ ప్రపంచానికి దూరముగా ఉన్న మరో లోకములో అనుభవము చేస్తూ ఉండినాను. ఆ లోకములో నేనొక పెద్ద హాలు చూచాను. ఆ హాలు చాలా అందముగా అలంకరింబపడి ఉండినది. ఈ కలియుగ ప్రపంచములో అటువంటి సుందరమైన హాలు ఉండుట అసంభవము. ఆ సుందరమైన హాలులో సుమారు 10 సంవత్సరముల వయస్సు గల పూర్తిగా అలంకరింపబడిన మోహనమూర్తి అయిన శ్రీకృష్ణుడు నన్ను రమ్మని తన వ్రేలితో నన్ను రమ్మని, తనతో నాట్యము చేయమని సైగ చేస్తూ ఉండినాడు.

నేను ధ్యానావస్థ నుండి దిగి స్వయమును శరీరములో అనుభవము చేశానో నా చుట్టూ కొంత మంది మాతలు కూర్చొని ఉండుట చూచి భయపడి, బాగా ఏడ్వసాగాను. నాకేమయిందో, వారందరు నన్ను ఎందుకు చూస్తున్నారో ఆలోచించాను. నా లౌకిక తల్లి, మరి కొంతమంది సంబంధీకులు చాలా ప్రేమతో నన్ను - " నీవు ఏమి చూచావు"? అని అడిగారు. నేను ఎప్పుడు కూడా శ్రీకృష్ణుని విగ్రహము పై విశేష గమనమివ్వలేదు. కనుక నాకు కృష్ణుని గురించి జ్ఞానము ఏ మాత్రము తెలియదు. అతడు ఎవరో కూడా నాకు తెలియదు. కనుక నేను ఎవరిని చూచానో తెలుపలేక పోయాను, వర్ణించలేకపోయాను. నేను అనిశ్చితమైన భాషలో ఎవరో చాలా సుందరమైన, చాలా అలంకరింపబడిన చాలా బాగుండి నన్ను ఇలా రమ్మని సైగ చేస్తూ పిలుస్తూ ఉండినాడు, బాల్యములో తెలిసీ తెలియని స్థితిలో నేను కొంత వర్ణించాను.

కాని మా లౌకిక తల్లి గీతను పఠించేది. నాకు శ్రీకృష్ణుడో మరెవరో దేవతల సాక్షాత్కారమయిందని అర్థము చేసుకొన్నది. అందువలన ఆమె శ్రీకృష్ణుని, శ్రీరాముని చిత్రములను తెచ్చి నాకు చూపించి నీవు చూచింది వీరినా? అని అడిగింది. కాని నాకు చెప్పుటకు కష్టమైంది. ఎందుకనగా చిత్రకారులు తయారు చేసిన చిత్రాలు వాస్తవమైనవి కావు. చిత్రకారుడు తన భావము ఎలా ఉంటుందో అలా తయారు చేయగలడు. ఆ చిత్రకారులకు సాక్షాత్కారము కానందున వారు సత్యమైన చిత్రములను తయారు చేయలేరు, ఇప్పుడు నాకు దివ్యదృష్టి ద్వారా ఏ వాస్తవిక రూపము సాక్షాత్కారమైనదో దానికి పోల్చి చూస్తే ఈ చిత్రములు పూర్తి నీరసముగా, కృత్రిమముగా అనిపించాయి. అందువలన ఆ దినము చూచినది శ్రీకృష్ణుని చిత్రమని చెప్పుట కష్టమైనది. కాని వారి పోజ్, వారి మురళి, వస్త్రములు ధరించుటలో కొన్ని పోలికలుండినాయి. కనుక నేను చూచిన వారు ఇలాగే ఉండినారు. కాని వారు ఈ చిత్రముకంటె చాలా సుందరముగా ఉండినారు, అలంకరింపబడి ఆకర్షణమూర్తిగా కూడా ఉండినారని చెప్పాను. వారికి ఈ చిత్రానికి పోలికే లేదు. వారి ముందు ఈ చిత్రము దేనికి పనికి రాదని చెప్పాను.

ఈ విధముగా సాక్షాత్కారములు చాలా మంది పిల్లలకు, పెద్ద వయసులో ఉన్నవారికి కూడా జరుగుతూ ఉండేవి.

### అందరికీ పితృ ప్రేమ

ఈ విధముగా పాటలు పాడుచూ పాడుచూ, గోప గోపికలందరు అనగా సత్సంగములోని సోదరీ-సోదరులందరు సంతోషముగా ఊయలలూగుతూ ఉండినారు. చాలా సార్లు దాదా సత్సంగమును పూర్తి చేసి పోవునపుడు మాతలు, సోదరీ-సోదరులందరు లేచి దాదా ముందు నిలబడిపోయేవారు. దాదాగారి పవిత్ర పితృ సమాన దృష్టి ఆత్మలందరి పై పడేది. అందరిని బాబా 'బిడ్డా అనో, అమ్మాయి అనో మధురముగా పలుకరించేవారు. అక్కడున్న వారందరు, బాబాను ఆత్మ రూపములో, ఆత్మల పిత, జగత్పిత లేక ధర్మపిత ఎదురుగా నిలబడి ఉన్నట్లు అనుభవము చేసేవారు. అందరి హృదయాలలో పిల్లల వలె స్నేహ ఉద్రేకము కలిగేది, వారి అంతః చేతన వీరు మా బాబా (తండ్రి) అని చెప్పేది. వారందరు వారిని 'ఓం బాబా' అని పిలిచేవారు.

చాలా మంది వృద్ధులు, ముఖీలు(నాయకులు)లేక చౌదరీలు ఎవరైతే బాబాకు ముందే పరిచితులో వారు కూడా బాబా సన్ముఖమునకు వస్తూనే, తప్పిపోయిన పిల్లలు తమ తండ్రిని కలుస్తూ ఉన్నట్లు అనుభవము చేసేవారు. చాలా మంది నూతన సోదరీలు, పురుషులు ఎవరికైతే ఇంతకు ముందు బాబా పరిచయము లేదో, వారు సత్సంగమునకు మొదటి సారి వచ్చి బాబాను చూస్తూనే, వారి కనుల నుండి ప్రేమ బాష్పాలు రాలుతూ అనుకోకుండానే అకస్మాత్తుగా వారి నోటితో, కాదు కాదు అతిప్రేమతో 'బాబా - బాబా' అను ప్రేమతో తడిసిన శబ్ధములు వెలువడేది.

బాబా " ఓ కూతురా (బేటీ)! ఓ కొడుకా (బేటా)! బాబా మీ ముందే నిలబడి మాట్లాడుచున్నారు. బిడ్డా ఏమో చెప్పు."

అందుకు వారు - " బాబా ఇంతకాలము మీరు ఎక్కడుండినారు, మమ్ములను మరచిపోయి ఉండినారా? ఇన్ని సంవత్సరాల తర్వాత మమ్ములను కలుసుకొనుటకు వచ్చారు. బాబా, ఓ బాబా! మేము మిమ్ములను ఎప్పటికి మరచిపోము! బాబా, మీరు అతిత్వరగా మమ్ములను ఈ మురికి, వికారి ప్రపంచము నుండి ఎక్కడికైనా చాలా దూరంగా తీసుకెళ్ళండి". ఆ దినాలలో ఒక గ్రామఫోను రికార్డు నడుస్తూ ఉండేది. అందులో ఈ పాట ఉండేది.

ఈ పాప పప్రంచము నుండి ఎక్కడకైనా దూరముగా తీసుకెళ్లు
ఎక్కడ మనసు సుఖమును పొందుకుంటుందో, అక్కడికి తీసుకెళ్లు
లోకుల శబ్ధముల నుండి, పప్రంచ దృష్టుల(చూపులు) నుండి
ఆహా! ఇంకెక్కడికైనా తీసుకెళ్లు, ఇప్పుడు అక్కడకే త్వరగా తీసుకెళ్లు
ఈ పాప పప్రంచము నుండి ఇప్పుడెక్కడకైనా దూరముగా తీసుకెళ్లు............

సత్సంగమునకు వచ్చు మాతలు కన్యలు విన్నప్పుడు, వారికి మా కొరకే రికార్డును పరమపిత పరమాత్మ ఎవరి ద్వారానో తయారు చేయించారనిపించింది. ఈ పాట పాడి-పాడి వారు బాబాతో - " బాబా ఇక చాలు, ఇప్పుడు మమ్ములను మీ వెంట శాంతిధామానికి తీసుకెళ్లు......." అనేవారు బాబా చాలా ప్రేమతో - "బిడ్డా ఓ మధురమైన బిడ్డా, మీ కొరకు బాబా ఏ బహుమతి తెచ్చారో చూడు" అనేవారు.

ఈ మధురమైన మాటలు వింటూనే గోపగోపికలు (సోదరీ-సోదరులు) స్వయమును అంతః వాహక (సూక్ష్మ) శరీరములో అనుభవము చేస్తూ, దివ్య చక్షువు ద్వారా వైకుంఠమును సాక్షాత్కారములో గద్గద హృదయము (అపూర్వమైన ఆనందము)తో నవ్వుతూ స్వయంను పరమ భాగ్యశాలురుగా అనుభవము చేస్తూ - " ఓం బాబా ఇప్పుడు మేము సుఖధామమునకు దారి తెలుసుకున్నాము, చూచాము. బాబా ఇప్పుడు మేము శాంతిధామమునకు చేరుకున్నాము. బాబా ఇప్పుడు మేము ఈ పతిత వికారి ప్రపంచములో, ఈ మృత్యులోకానికి వెళ్లము"................... ఈ స్థితిలో వారు ఒక మధురమైన పాటను తయారు చేశారు. ఆ పాటను వారందరు కలిసి సభలో కూడా పాడుతూ ఉండేవారు. పాట పాడుతూ, వింటూ వారికి - పక్షుల వలె ఈ ప్రపంచము నుండి చాలా పైకి ఆత్మల ఇంటికి ఎగిరిపోతున్నామనిపించేది. పాటలోని కొన్ని శబ్ధాలు ఈ క్రింద లభించబడినది.

ఈ బహ్మ్ర జ్ఞానమును పాడుతూ పైకెగిరి ఓం లోకి పోతున్నాము
తనువు, మనసు, ధనముల స్మృతిని మరపించి నిజధామానికి పోతాము
అలసిపోయిన పక్షులన్ని కలిసి నిజస్థావరానికి వెళ్లిపోతాయో,
అలా సఖియలారా, జన్మ మరణములతో అలసిపోయి అతీతమై
నేను దుఃఖముతో తిరుగుతూ ఉండినాను, నా నిజ నివాసమును మరచిపోయి ఉండినాను
ఓం మండలి నాకు లక్ష్యమును తెలిపి, నన్ను ఘన శ్యామునితో కలిపింది.
గిన్నెలు నింపి–నింపి అమృతము తాగుతాను, ప్రతి నిత్యము జ్ఞాన స్నానము చేస్తాను.
అవినాశి జ్ఞానమును పాడుతూ–పాడుతూ సుఖధామానికి వెళ్లిపోతాను.

ఈ విధముగా వారు సుఖశాంతిమయ జీవితమును అనుభవము చేస్తూ-చేస్తూ దేహ స్పృహను మరచిపోయేవారు. దినమంతా ఒక అలౌకిక మస్తీ (నషా)లో ఉండేవారు. వారి జీవితములోని సుఖమును పరివర్తనను చూచి పట్టణములోని, అనేక వృద్ధ పురుషులు, తమ పుత్ర, పుత్రికలతో, అనగా కుటుంబమంతా

సత్సంగమునకు వచ్చేవారు. వారిలో లిఖుమల్, రత్నచందేగారు, దయారామ్‌గారు, తర్వాత విశ్వకిశోర్‌గారు కూడా ఉండినారు. వీరంతా హైదరాబాదులోని ప్రసిద్ధ చెందిన వ్యక్తులు. సపరివారమున వచ్చి జ్ఞాన రత్నాల ఖుషీలో, జ్ఞానామృతము, పవిత్రతల నషాలో ఉత్సాహముగా, ముందుకు పోతూ ఉండినారు, ఈ సత్సంగమునకు వచ్చు సోదరీ -సోదరులు ఈ అనుభవ యుక్త పాటను తయారు చేశారు. దీనిని వారందరు కలిసి పాడేవారు.

జ్ఞాన నగరములో పంచ వికారములను త్యజించి గడుపుతాను

ప్రేమనగరములో అశుద్ధ విచారములను త్యజించి గడుపుతాను

జ్యోతి నగరములో దేహ అహంకారమును త్యజించి ఇల్లు కట్టుకుంటాను

జ్ఞాన నగలు, జ్ఞాన అలంకారాలు, అన్ని జ్ఞాన శృంగారములు ఆహో హో............

జ్ఞాని మాత జ్ఞాని పిత కుటుంబ పరివారమంతా జ్ఞానులే.

జ్ఞాన సాంగత్యములో జీవితమంతా గడుపుతాను, యోగమే ప్రాణాధారము

ఈ ప్రపంచములో జ్ఞానముతోనే సాటిలేని ఆనందము

జ్ఞానికి సుఖానుభూతి కలుగుతుంది

జ్ఞానస్వరూప యుగల్‌కు గల ప్రేమ అతిభిన్నమైనది

పరమపిత సత్యమైన సద్గురువు, శాంతి భండారము

ఓ సఖీ నీవు సదా జ్ఞానామృతము తాగుతూ ఉండు

జ్ఞానము ద్వారా ఈ ప్రపంచములో సాటిలేని ఆనందముంది.

ఆ సమయములో సభ (సత్సంగము) ఇంద్ర సభ వలె, హంసల గుంపు కూర్చున్నట్లు శోభాయమానముగా ఉండేది. కన్యలు, మాతలు ఎవరైతే చాలా ఫ్యాషన్‌బుల్‌గా ఉండేవారో, శృంగార ప్రియులుగా ఉండేవారో, వజ్రవైఢూర్యాల నగలతో అలంకరింపబడి ఉండేవారో, అశుద్ధ ఆహార పానీయములను భుజించేవారో వారిప్పుడు పవిత్ర గీతా జ్ఞానమును విని తమంతకు తామే పవిత్రతా మార్గములోనికి వస్తూ ఉండినారు. బాబా లేక పితాశ్రీగారి జీవిత ప్రభావము అందరి పై ఎంతగా పడినదంటే వారి ప్రాక్టికల్ జీవితము నుండి ప్రేరణ తీసుకొని వారిలో కూడా త్యాగ భావము వచ్చేసింది. ఇప్పుడు వారందరి జీవితములు సదా శ్రేష్ఠమైన ఆలోచనలు, మధురమైన మాటలు, జ్ఞానయుక్త దృష్టి, సాత్విక వృత్తి గల జీవితములుగా కాసాగాయి. వారు పవిత్ర జీవితమును గడుపుటలో మంచి అభిరుచిని తీసుకున్నారు. కనుక ఇప్పుడు వారికి కామవాసన గల జీవితము దుర్గంధ పూరితముగా, విషయుక్తముగా, నీచముగా కనిపించింది. జ్ఞానామృతము తాగుట వలన వారికి ఒక నూతన జీవితము లభించింది. అందులో ఒక అద్భుతమైన సాటిలేని సుఖము లభించింది. కనుక వారు బ్రహ్మచర్య వ్రతమును అవలంభిస్తూ ప్రభువును మనసులో నిలుపుకొని, యోగుల వంటి జీవితమును గడుపుతామని మనసులో ప్రమాణము చేసుకున్నారు. ఇంటిలో ఉంటాము కాని కమలపుష్ప జీవితమును తయారు చేసుకుంటాము, వికారములనే బురుద అంటకుండా అతీతముగా ఉంటామని నిర్ణయించుకున్నారు.

**సర్వోత్తమ సేవలో మాతలు – కన్యలకు బాబా తమ సర్వస్వము అర్పించుట**

ఇప్పుడు బాబా సత్సంగమును లేక ఈశ్వరీయ జ్ఞాన తరగతిని వికసిత రూపములో చూశారు. పరమపిత పరమాత్మని అద్భుత చమత్కారమును చూచి వారు ఓం రాధను ఈ సత్సంగానికి లేక ఈశ్వరీయ విశ్వవిద్యాలయమునకు ఆనరరీ (గౌరవ) ఇంచార్జిగా నియమించారు. ఆమెకు తోడు 8, 10 మంది జ్ఞాన నిష్ఠ కన్యలను, మాతలను కలిపి ఒక మేనేజింగ్ కమిటి (కార్యనిర్వాహక సమితి) ఏర్పాటు చేసి తమ సమస్త ధన సంపదలను ఆ కమిటీకి అర్పించారు. (1936 అక్టోబర్ మాసములో ఈ కమిటి ఏర్పాటు చేయబడింది.) ఈ విషయములో వారు ఇలా వ్రాశారు - నేను నా సర్వ బంగారు, నగలు, భూములు, చల-అచల సంపదనంతా ఈశ్వరీయ సేవ కొరకు ఉపయోగించుటకు వీలుగా ఈ మాతల కమిటీకి అర్పితము చేస్తున్నాను. కనుక అప్పటి నుండి మాతలే మొత్తం కార్యమును సంభాళించ సాగారు. (1937 ఫిబ్రవరి 18 తేదీన విల్లు వ్రాశారు)

**ఈ సత్సంగమునకు " ఓం మండలి " అను పేరు ఎందుకు వచ్చింది?**

అప్పటి నుండి ఈ సత్సంగము చాలా ఉన్నతిని ప్రాప్తి చేసుకొన సాగింది. ఈ సత్సంగములో ఓం ధ్వని

చేస్తూ ఉండుట వలన దాని అర్థ సహిత స్వరూపములో స్థితము చేయించుట వలన ప్రజలలో ఈ సత్సంగము ఓం మండలి అను పేరుతో విఖ్యాతమైనది.

కాశ్మీరు నుండి తిరిగి వచ్చిన బాబా అనేక మంది మాతలు, సోదరీలు, పురుషుల జీవితాలలో ఈశ్వరీయ మెరుపు వస్తూ ఉండుట గమనించారు. వారి జీవితాలలో పవిత్రత, ఆనందాలు ప్రవేశించాయి. ఇది చూచి బాబా చాలా సంతోషించారు. తనను నిమిత్తముగా చేసి గుప్త రూపములో స్వయం పరమపిత పరమాత్మ నర-నారీల జీవితములను జ్ఞానయుక్తముగా తయారు చేయు కార్యమును ఎలా చేస్తున్నారో చూచి బాబా చాలా ఆశ్చర్యపడేవారు. పరమాత్మ తప్ప ఏ మానవ మాత్రునితో కూడా ఈ కార్యము జరిగేదే కాదు. పరమపిత పరమాత్మయే తన శరీరమును మాధ్యముగా చేసుకొని ఆత్మల జన్మ-జన్మాంతరముల జ్ఞానపిపాసును తీరుస్తూ ఉండినారు.

అప్పుడు పరమపిత పరమాత్మ శివుడు అనగా గీతా భగవానుడు వారి ముఖకమలము ద్వారా 5 వేల సంవత్సరముల క్రితము వలె ఈ మహావాక్యమును ఉచ్ఛరించారు. " కామ వికారము నరక ద్వారము " బ్రహ్మచర్య వ్రతమును పాటించకుంటే జ్ఞానామృతము పూర్తిగా ధారణ కాదని తెలిపించేవారు. కామవికారమనే సిక్కుల గ్రంధముల మూత్ పలీతి (మురికి బట్టలు) అని అన్నారు. ఈ వికారమే ఆత్మను పతనమనే గోతిలో పడవేయు హాలాహల విషము. సత్సంగములోకి వచ్చు స్త్రీ-పురుషులు జ్ఞానామృత రసమును చవి చూశారు. వారికి పవిత్ర జీవితములోని ఆనందము లభించింది. అందువలన వారు ఇప్పుడు స్వతహాగా మనసులో పవిత్రమైన జీవితమును గడపాలని ఆలోచించి నిశ్చయించుకున్నారు, వారికి ఇప్పుడు కామ వికారము గల జీవితము చాలా మురికి (రోత)గా అనిపించింది. కోరికలు, అత్యాశలు వారికి మృత్యువు కంటె అధిక దుఃఖదాయకమైనవిగా అనుభవమవుతూ ఉండినాయి.